విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
99492 22450
ప్రభాత సూర్య
www.suryaa.news

ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
16-3-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 195

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## కాంగ్రెస్ పార్టీకి జీవన్ రెడ్డి

# గుడ్ బై!



2లో

ప్రభాత సూర్య, తెలంగాణ బ్యూరో

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి షాక్. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా నాలుగు దశాబ్దాల పాటు కాంగ్రెస్ జెండా మోసిన సీనియర్ నేత జీవన్ రెడ్డి పార్టీకి గుడ్ బై చెప్పనున్నట్లు ప్రచారం నడుస్తోంది. గత కొద్దిరోజులుగా జరుగుతున్న పరిణామాలతో ఆయన తీవ్ర మనస్థాపనతో ఉన్నారు. అందుకే తీవ్ర నిర్ణయం దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. గత కొంతకాలంగా కాంగ్రెస్ కార్యకలాపాలకు దూరంగా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీలో తనకు తగిన గౌరవం దక్కడం లేదని ఆవేదనతో ఉన్నారు.

### నాలుగు దశాబ్దాల అనుబంధానికి కటీఫ్

### కెసిఆర్, కేటీఆర్‌తో సమావేశం

### గులాబీ పార్టీలో చేరేందుకు నిర్ణయం

ఈ నేపథ్యంలో ఎన్ని రోజులు ఏ పార్టీపై పోరాటం చేశారో.. అదే పార్టీ వైపు అడుగులు వేస్తున్నారు. త్వరలో ఆయన గులాబీ పార్టీలో చేరుతారని ప్రచారం నడుస్తోంది.కెసిఆర్ తో పాటు కేటీఆర్ కు ఆయన టచ్ లోకి వెళ్ళారని..

ఆపరేషన్ బీఆర్ఎస్-2

మొదలైందా? గులాబీ పార్టీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్లో చేరేందుకు తెరవెనుక ప్రయత్నాలు ప్రారంభం అయ్యాయా? ఎమ్మెల్యేలపై అనర్హత కొలిక్కి రావడంతో కొత్త ప్రయత్నం మొదలైందా? గులాబీ పార్టీకి ప్రతిపక్ష హోదా లేకుండా సీఎం రేవంత్ పావులు కదుపుతున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి.



## 10 మంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు

# జంప్!

### గులాబీ పార్టీకి షాక్

### అనర్హత వేటు భయం తొలగడంతో పావులు

### తెలంగాణ రాజకీయాల్లో కొత్త సమీకరణలు

ప్రభాత సూర్య, తెలంగాణ బ్యూరో:

కాంగ్రెస్లో జంప్ చేసిన పదిమంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పిటిషన్లను స్పీకర్ కొట్టివేశారు. అయితే ఇప్పుడు అదే అదునుగా మరో 10 మంది గులాబీ పార్టీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ గూటికి చేరేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. అనర్హత వేటు భయం ఒకవైపు పోయింది. ఇంకోవైపు బీఆర్ఎస్ పరిస్థితి ఆశాజనకంగా లేదు. అందుకే గులాబీ పార్టీ ఎమ్మెల్యేలు కదలిక మొదలయిందని.. కాంగ్రెస్ పార్టీ నుంచి పావులు కదపడం ప్రారంభం కావడంతో బిఆర్ఎస్ నుంచి చేరికలు ప్రారంభం అవుతాయి అన్న విశ్లేషణలు వస్తున్నాయి.

రేవంత్ గట్టి ప్రయత్నం

మొన్నటి ఎన్నికల్లో గులాబీ పార్టీ 36 స్థానాల్లో విజయం సాధించింది.

2లో



## మెట్రో టేకోవర్ చెల్లింపులపై స్పష్టత

### బడ్జెట్ సమావేశాల్లో నిధుల విడుదల

### రూ.13వేల కోట్ల బ్యాంకు రుణాలు

### 3 శాతం వడ్డీతో అందజేయనున్న ఐఆర్ఎఫ్‌సీ

### నెలాఖరు వరకు టేకోవర్ పూర్తి

మెట్రో టేకోవర్ ప్రక్రియ ఊపందుకుంది. ఎట్టిపరిస్థితుల్లోనూ ఈ నెలాఖరులోగా ప్రాజెక్టును స్వాదీనం చేసుకొనే దిశగా ప్రభుత్వం కార్యాచరణను వేగవంతం చేసింది. ఎల్అండ్‌టీ సంస్థకు చెల్లించాల్సిన పెండింగ్ బకాయిలను ప్రభుత్వమే చెల్లించే అవకాశం ఉంది. 16వ తేదీ నుంచి జరగనున్న బడ్జెట్ సమావేశాల్లో చర్చించి నిర్ణయం తీసుకొనే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు. మెట్రో టేకోవర్‌లో భాగంగా రూ.15 వేల కోట్ల రుణాలను ప్రభుత్వం బదలాయించుకోనున్న సంగతి తెలిసిందే..



## డ్రగ్స్‌కు పూర్తిగా వ్యతిరేకం

'ఎక్స్'లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

బాధ్యతాయుత పదవుల్లో ఉండి డ్రగ్స్ వాడడం దురదృష్టకరం

ప్రతి డ్రగ్స్ కేసులోకి నా పేరును లాగాలని చూస్తే చట్టపరంగా నోటీసులిస్తా

2లో



## నాగబాబుకు ఒక నియోజకవర్గం!

శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల పై ఫోకస్

తరచూ పర్యటనలు

వైసిపి నుంచి చేరికలకు ప్రోత్సాహం

స్థానికంగానే ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రభాత సూర్య విశాఖపట్నం:

జనసేన విస్తరణ దిశగా అడుగులు వేస్తోంది. ప్రధానంగా ఈసారి ఉత్తరాంధ్ర పై ఫోకస్ చేస్తోంది. ఈ కార్యక్రమం అయినా జనసేన తరఫున ఉత్తరాంధ్ర నుంచి ప్రారంభించడం ఇప్పుడు సంప్రదాయంగా మారింది. పార్టీ

2లో

## చంచల్ గూడ జైలుకు

# రోహిత్ రెడ్డి

- మొయినాబాద్ ఫాంహౌస్ డ్రగ్స్ కేసులో రిమాండ్
- 14 రోజుల రిమాండ్ విధించిన కోర్టు
- రోహిత్ రెడ్డి సోదరుడు, మరొకరికి కూడా
- ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ కూ పాజిటివ్
- స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపేసిన పోలీసులు

2లో



మొయినాబాద్ ఫాంహౌస్ డ్రగ్స్ కేసు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఈ కేసులో తాండూరు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పైలట్ రోహిత్ రెడ్డిని పోలీసులు జైలుకు పంపించారు. రోహిత్ రెడ్డితోపాటు శనివారం రాత్రి ఈగల్ టీం దాడుల్లో పట్టుబడిన ఆయన సోదరుడు రితేశ్ రెడ్డిని, నమత్ శర్మ అనే మరో వ్యక్తిని కోర్టులో హాజరు పరచగా..

## సంక్షేమ పథకాల్లో మైనారిటీలకు సింహభాగం..



చిన్నారులకు రంజాన్ కానుకలు అందిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

### వారి సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

### ఇఫ్తార్ విందులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

### ఐకమత్యమే అభివృద్ధికి ఇంధనం: సీఎం రేవంత్

హైదరాబాద్: తెలంగాణ గడ్డపై గంగా--జమునా తెహజీబ్ వర్ధిల్లుతోందని, అన్ని మతాల ప్రజలు కలిసిమెలిసి ఉండటమే రాష్ట్ర అభివృద్ధికి అసలైన ఇంధనమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. దేశంలో మతపరమైన విభజనలకు కొందరు ప్రయత్నిస్తున్నారని, అటువంటి శక్తుల పట్ల అప్రమత్తంగా

2లో



## అవమానంతో రగిలిపోతున్న పిఠాపురం వర్మ!

నామినేటెడ్ పదవి ఇవ్వని ప్రభుత్వం

పట్టించుకోని జనసేన నాయకత్వం

సొంత పార్టీ నుంచి ఆదరణ కరువు

ప్రభాత సూర్య ఆంధ్రప్రదేశ్ బ్యూరో

:పిఠాపురం వర్మ విసిగిపోయారు. ఇలా అయితే పిఠాపురంలో రాజకీయాలు చేయలేమని తేల్చేశారు.

# కాంగ్రెస్ పార్టీకి జీవన్ రెడ్డి గుడ్ బై!

(మొదటి పేజీ తరువాయి)

అక్కడ నుంచి సానుకూలత రావడంతో పార్టీలో చేరేందుకు సిద్ధపడ్డారని ప్రచారం నడుస్తోంది. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన తర్వాత నేరుగా అయిన గులాబీ పార్టీ కండువా కప్పుకుంటారని కూడా పొలిటికల్ వర్గాల్లో ప్రచారం సాగుతోంది. ఉగాది తర్వాత ఆయన గులాబీ పార్టీలో చేరడం ఖాయంగా కనిపిస్తోంది.

**ఆరుసార్లు శాసనసభ్యుడిగా..**

కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలం సేవలందించారు జీవన్ రెడ్డి. జగిత్యాల నుంచి ఆరుసార్లు అసెంబ్లీకి ఎన్నికయ్యారు. ఉమ్మడి రాష్ట్రంలో రెండుసార్లు మంత్రిగా కూడా పనిచేశారు. ప్రస్తుతం పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఉన్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ నాయకత్వం తనకు గౌరవం ఇవ్వకపోవడంపై ఆవేదనతో ఉన్నారు. ముఖ్యంగా తన ప్రత్యర్థులైన ఎమ్మెల్యే సంజయ్ ను కాంగ్రెస్ పార్టీలో చేర్పించుకోవడంపై ఆయన ఆవేదనతో ఉన్నారు. ఆయన చేసిన అభ్యంతరాలను కనీస పరిగణలోకి తీసుకోలేదు కాంగ్రెస్ నాయకత్వం. అందుకే గౌరవం లేని చోట తాను ఉండలేనని భావిస్తున్నారు. ఇప్పటికే ఈ విషయాన్ని బాహాటంగా ప్రకటించారు. అయితే కొద్ది రోజులుగా కేసీఆర్ తో పాటు కేటీఆర్ కు టచ్ లోకి వెళ్ళినట్లు ప్రచారం ఉంది. గులాబీ పార్టీలో చేరితే సముచిత స్థానం కల్పిస్తామని.. రాజకీయంగా ప్రాధాన్యం ఇస్తామని వారు భరోసా ఇవ్వడంతో అటువైపుగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తే నాలుగు దశాబ్దాల అనుబంధానికి తెరపడినట్టే.

**టిడిపి ద్వారా ఎంట్రీ..**

జీవన్ రెడ్డి సీనియర్ మోస్ట్ లీడర్. 1983లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా జగిత్యాల నుంచి పోటీ చేసి గెలిచారు. అసెంబ్లీలో అడుగుపెట్టారు. ఎన్టీఆర్ మంత్రివర్గంలో ఎక్సైజ్ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అయితే నాదేండ్ల మనోహర్ ఎపిసోడ్ నేపథ్యంలో 1985లో ఎన్నికలు వచ్చిన సంగతి తెలిసిందే. అయితే ఎన్టీఆర్ తో విభేదించి జీవన్ రెడ్డి మళ్ళీ కాంగ్రెస్ గూటికి చేరారు. ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. 1989లో కాంగ్రెస్ అభ్యర్థిగా గెలిచారు. 1994లో మళ్లీ ఓడిపోయారు. అయితే 1996లో జరిగిన ఉప ఎన్నికల్లో మళ్లీ గెలిచారు. 2004లో గెలవడంతో రాజశేఖర్ రెడ్డి మంత్రివర్గంలో అమాత్య పదవి దక్కించుకున్నారు. 2009లో కరీంనగర్ లోక్సభ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. 2014లో మళ్లీ గెలిచారు జగిత్యాల నియోజకవర్గం నుంచి గెలిచారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం ఓడిపోయారు. అటు తరువాత పట్టభద్రుల ఎమ్మెల్సీగా కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచారు. అయితే గత ఎన్నికల్లో గులాబీ పార్టీ నుంచి గెలిచిన సంజయ్ కుమార్ ను కాంగ్రెస్ పార్టీలో చేర్పించుకోవడంపై అభ్యంతరం తెలిపారు. అయితే ఆయనను చేర్చుకోవడమే కాదు జీవన్ రెడ్డి కంటే ప్రాధాన్యం ఇవ్వడాన్ని తట్టుకోలేకపోయారు.

**గత కొద్దిరోజులుగా మనస్థాపంతో..**

గత కొంతకాలంగా తీవ్ర మనస్తాపంతో ఉన్నారు జీవన్ రెడ్డి. అందుకే మొన్న మున్సిపల్ ఎన్నికల్లో కూడా ఆయన ప్రచారం చేయలేదు. తనకున్న సోషల్ మీడియా ఖాతాల్లో కాంగ్రెస్ పార్టీ గుర్తును కూడా తొలగించారు. కేటీఆర్ తో సమావేశం అయ్యారు. కీలకమైన డిమాండ్స్ ను పెట్టారు. అందుకు ఆయన అంగీకరించి కేసిఆర్ తో భేటీ అయ్యేలా చూసారు. అందుకే ఇంత చెరిగాక కాంగ్రెస్ పార్టీలో కొనసాగడం కష్టమని భావిస్తున్నారు జీవన్ రెడ్డి. అందుకే ఈనెల 20 తర్వాత బీఆర్ఎస్ లో చేరేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఒక విధంగా ఇది కాంగ్రెస్ పార్టీకి షాకింగ్ పరిణామమే.

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మంచి పట్టున్న నాయకుడు జీవన్ రెడ్డి. తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ అంటే ముందుగా గుర్తొచ్చే పేరు ఆయనదే. అయితే ముక్కు సూటితనంతో రాజకీయంగా ఎన్నో రకాల ఇబ్బందులు తెచ్చుకున్నారు. వాస్తవానికి ఇప్పుడున్న సీనియర్లలో కమిట్మెంట్ ఉన్న నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు. పని ఆయనకు మంత్రి పదవి దక్కలేదు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత. అప్పటినుంచి మనస్తాపంతో ఉన్నారు. మరోవైపు అతడి ప్రత్యర్థిని తీసుకొచ్చి ప్రాధాన్యం ఇస్తున్నారు. దీనిని ఎంత మాత్రం సహించుకోలేకపోయారు జీవన్ రెడ్డి. అందుకే నాలుగు దశాబ్దాల అనుబంధం ఉన్న కాంగ్రెస్ పార్టీతో తెగ తెంపులు చేసుకునేందుకు సిద్ధపడ్డారు.



## నాగబాబుకు ఒక నియోజకవర్గం!

ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గిరిజనుల మధ్య జరుపుకున్నారు.డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. అదే మాదిరిగా ఆయన సోదరుడు ఎమ్మెల్సీ నాగబాబు సైతం ఉత్తరాంధ్ర పై ఫుల్ ఫోకస్ పెట్టారు. వచ్చే ఎన్నికల్లో ఆయన శ్రీకాకుళం జిల్లా నుంచి పోటీ చేస్తారని ప్రచారం నడుస్తోంది. అందుకు తగ్గట్టుగానే ఆయన చర్యలు ఉన్నాయి. తరచు ఎచ్చెర్ల నియోజకవర్గం లో ఆయన పర్యటన చేస్తున్నారు. 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఎచ్చెర్ల నియోజకవర్గం లోని నిర్వహించారు నాగబాబు. తద్వారా వచ్చే ఎన్నికల్లో ఆయన ఎచ్చెర్ల నుంచి బరిలోకి దిగుతారని సంకేతాలు పంపించగలిగారు.

**నియోజకవర్గ దత్తత..:** ప్రస్తుతం జనసేనలో ఎమ్మెల్సీగా ఉన్నారు నాగబాబు. ఆయనను మంత్రివర్గంలోకి తీసుకుంటామని సీఎం చంద్రబాబు స్వయంగా ప్రకటించారు. దీంతో ఆ ముచ్చట కూడా తీరనుంది. అయితే ఎమ్మెల్సీగా ఉన్న నేతలు ఏదో ఒక నియోజకవర్గాన్ని దత్తత తీసుకోవాల్సి ఉంటుంది. అలా ఆయన ఎచ్చెర్ల నియోజకవర్గాన్ని దత్తత తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే అధికార యంత్రాంగానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రత్యేక ఆదేశాలు వెళ్లినట్లు కూడా ప్రచారం నడుస్తోంది. అధికారిక ఎమ్మెల్యేతో సమానంగా ఆయనకు ప్రోటోకాల్ ప్రకారంగా ఆహ్వానాలు అందించాల్సి ఉంటుందని కూడా రాష్ట్ర ప్రభుత్వం సర్క్యులర్ జారీ చేసినట్లు టాక్ నడుస్తోంది. ప్రస్తుతం ఎచ్చర్ల నియోజకవర్గం లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి నాగబాబు సమక్షంలో జనసేనలో పెద్ద ఎత్తున చేరికలు కూడా జరుగుతున్నాయి. దీంతో ఇప్పటివరకు జరుగుతున్న ప్రచారం నిజమేనని తెలుస్తోంది. నాగబాబు ఆధ్వర్యంలో ఎచ్చెర్ల నియోజకవర్గం లో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరగడంతో ఈ అనుమానాలకు మరింత బలం చేకూరింది.

**బిజెపి అభ్యర్థి గెలుపు..:** మొన్నటి ఎన్నికల్లో ఎచ్చెర్ల నుంచి కూటమి అభ్యర్థిగా బిజెపికి చెందిన నడుకుదుటి ఈశ్వరరావు గెలిచారు. ఇది తెలుగుదేశం పార్టీకి బలమైన నియోజ కవర్గం. 2004 వరకు ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గం. ఐదుసార్లు సీనియర్ నాయకురాలు ప్రతిభా భారతి నియోజకవర్గం నుంచి గెలిచారు. 2009 నుంచి కళా వెంకట్రావు ఇక్కడ పోటీ చేస్తూ వచ్చారు. అయితే 2024 ఎన్నికల్లో అనూహ్యంగా కళా వెంకట్రావు విజయనగరం జిల్లా చీపురుపల్లి కి షిఫ్ట్ అయ్యారు. ఇక్కడ నుంచి బిజెపికి ఛాన్స్ ఇవ్వడంతో ఈశ్వరరావు పోటీ చేసి గెలిచారు. ఆయన చక్కటి సమన్వయంతో ముందుకు సాగుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో మెగా బ్రదర్ నాగబాబు ఈ నియోజ కవర్గపై దృష్టి పెట్టడం మాత్రం హాట్ టాపిక్ గా మారింది.

## డ్రగ్స్‌కు పూర్తిగా వ్యతిరేకం

హైదరాబాద్: మాదకద్రవ్యాలు మనుషులను రాక్షసులుగా మారుస్తాయని, బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న వ్యక్తులు కూడా డ్రగ్స్ వాడకానికి పాల్పడటం దురదృష్టకరమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి డ్రగ్స్ కేసులోకి తన పేరును లాగాలని చూస్తే చట్టపరమైన నోటీసులిస్తానని హెచ్చరించారు. ఈ మేరకు ఆదివారం ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. 'డ్రగ్స్, ఇతర అక్రమ పదార్థాల వాడకానికి నేను పూర్తిగా వ్యతిరేకం. మా పార్టీ బీఆర్ఎస్ డ్రగ్స్ వాడకాన్ని, చట్టవిరుద్ధ కార్యకలాపాలను తీవ్రంగా ఖండిస్తుంది. డ్రగ్స్ వాడుతున్న వారు లేదా విక్రయిస్తున్న వారు (పెడ్లర్లు), వారి రాజకీయాలతో సంబంధం లేకుండా చట్టప్రకారం కఠినంగా శిక్షించబడాలి. అయితే నీచమైన రాజకీయాల కోసం మా పార్టీ బీఆర్ఎస్‌ను ఇందులోకి లాగుతున్న తీరును నేను తీవ్రంగా ఖండిస్తున్నా.

## సంక్షేమ పథకాల్లో మైనారిటీలకు సింహభాగం..

ఉంటూ మత సామరస్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ప్రపంచంలో ఎక్కడ అశాంతి నెలకొన్నా, మన రాష్ట్రంలో మాత్రం మత సామరస్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఆదివారం సాయంత్రం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన రంజాన్ ఇఫ్తార్ విందులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మైనారిటీల సమగ్ర అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, రాజకీయంగా, పరిపాలనలో పెద్దపీట వేస్తున్నామని సీఎం చెప్పారు. ఎల్బీ స్టేడియంలో క్రికెట్ ఆడిన మహమ్మద్ అజహరుద్దీన్‌ను మైనారిటీ శాఖ మంత్రిగా నియమించుకున్నామని, అదనంగా 8 మంది మైనారిటీ నేతలకు వివిధ కార్పొరేషన్ల చైర్మన్లుగా అవకాశం కల్పించడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. దివంగత వైఎస్సార్ హయాంలో ముస్లిం మైనారిటీలకు 4 శాతం రిజర్వేషన్లు కల్పించడంలో కీలక పాత్ర పోషించిన సీనియర్ నేత షబ్బీర్ అలీ సేవలను గుర్తిస్తూ ఆయనను ప్రభుత్వ ప్రత్యేక సలహాదారుగా నియమించుకున్నామని తెలిపారు.

# చంచల్ గూడ జైలుకు రోహిత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

ముగ్గురికీ న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించారు. ఈ మేరకు వారిని పోలీసులు చంచల్ గూడ జైలుకు తరలించారు. హైదరాబాద్ శివార్లలోని మొయినాబాద్‌లోని ఒక ఫాంహౌస్‌లో శనివారం రాత్రి 'ఈగల్ టీమ్' పోలీసులు మెరుపు దాడులు చేసి.. డ్రగ్స్ పార్టీని భగ్నం చేసి పలువురిని అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. కాగా, ఆ ఫాంహౌస్ తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డిది కాగా, డ్రగ్స్ పార్టీ కూడా ఆయనే నిర్వహిస్తున్నట్లు తేలింది. ఈ దాడుల్లో పోలీసులు రోహిత్ రెడ్డితోపాటు మొత్తం 11 మందిని అదుపులోకి తీసుకున్నారు. వీరిలో ఏపీలోని ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ యాదవ్ కూడా ఉన్నారు. వారందరికీ డ్రగ్స్ పరీక్షలు నిర్వహించగా వారిలో ఆరుగురు డ్రగ్స్ తీసుకున్నట్లు ప్రాథమికంగా నిర్ధారణ అయింది. కానీ, వీరిలో ఎంపీ పుట్టా మహేశ్ సహా ముగ్గురికి స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపించేశారు. మిగిలిన మరో ఐదుగురికి డ్రగ్స్ టెస్టులో నెగెటివ్ రాగా.. వారిని కూడా విడుదల చేశారు. రోహిత్ రెడ్డి, రితేశ్ రెడ్డి, నమిత్ శర్మలను మాత్రమే రిమాండ్ చేశారు. ఫాంహౌస్ పై దాడులు నిర్వహించిన సమయంలో డ్రగ్స్ పార్టీలో పాల్గొన్న నమిత్ శర్మ తుపాకీతో గాల్లోకి కాల్పులు జరిపాడని, అది లైసెన్స్ డ్ రివాల్వరే కానీ, అతనిది కాదుని పోలీసులు తెలిపారు. రితేశ్ రెడ్డి పేరిట లైసెన్స్ ఉండగా.. కాల్పుల జరపాల్సిందిగా రోహిత్ రెడ్డి చెప్పారని అంటున్నారు. ఈ ఆరోపణలపైనే ఈ ముగ్గురికి రిమాండ్ విధించినట్లు తెలుస్తోంది.

సెల్ ఫోన్ల ధ్వంసం ఎందుకు?: మొయినాబాద్ ఫాంహౌస్ పై పోలీసులు దాడి చేసిన సందర్భంగా పైలట్ రోహిత్ రెడ్డి రెండు ఐఫోన్లను ధ్వంసం చేసినట్లు చెబుతున్నారు. విచారణలో భాగంగా ఆ ఫోన్‌లు రోహిత్ రెడ్డి , ఆయన పీఏ శ్రవణ్‌కు చెందినవని పోలీసులు గుర్తించారు. ప్రస్తుతం ఈ ఫోన్‌లలో ఉన్న డేటా, వాట్సాప్ చాట్స్ మరియు డ్రగ్స్ సరఫరాదారుల వివరాలను రాబట్టేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. దీనికోసం పీఏ శ్రవణ్‌ను పోలీసులు విచారిస్తున్నారు. అతను వెల్లడించే వివరాలు ఈ కేసులో కీలక మలుపు తిరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. కాగా, ఈ డ్రగ్స్ వ్యవహారంపై పలువురు కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా స్పందించారు. బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ డ్రగ్స్ మాఫియాకు కేంద్రంగా మారిందని ఆరోపించారు. రోహిత్ రెడ్డి డ్రగ్స్ తీసుకున్నట్టు తేలడంపై బీఆర్ఎస్ నాయకులు సమాధానం చెప్పాలని తాండూరు కాంగ్రెస్ ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి డిమాండ్ చేశారు. డ్రగ్స్ అంటే ఏంటో తనకు తెలియదని గతంలో కేటీఆర్ అన్నారని, సభ్య సమాజం తలదించుకునేలా బీఆర్ఎస్ నాయకుల ప్రవర్తన ఉందని విమర్శించారు దీనిపై బీఆర్ఎస్ నుంచి కేటీఆర్ స్పందించారు. "మాదకద్రవ్యాలు మనుషులను రాక్షసులుగా మారుస్తాయి. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్నవారు కూడా డ్రగ్స్ వాడుతుండటం అత్యంత దురదృష్టకరం. వ్యక్తిగతంగా నేను డ్రగ్స్, అక్రమ పదార్థాల వాడకానికి పూర్తిగా వ్యతిరేకం. మా పార్టీ డ్రగ్స్ వాడకాన్ని తీవ్రంగా ఖండిస్తుంది. డ్రగ్స్ వాడుతున్నా లేదా విక్రయిస్తున్నా, వారి పార్టీతో సంబంధం లేకుండా చట్టప్రకారం కఠినంగా శిక్షించాల్సిందే. అయితే, ఈ దారుణమైన పరిస్థితిలోకి బీఆర్ఎస్ పార్టీని లాగడాన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నా. ప్రతి డ్రగ్స్ కేసులోకి నా పేరును అనవసరంగా లాగితే చట్టపరమైన నోటీసులతో సమాధానం చెబుతా" అంటూ ఎక్స్ లో కేటీఆర్ పోస్ట్ చేశారు. అయితే బీఆర్ఎస్ అధిష్టానం తమ పార్టీ నాయకుడైన రోహిత్ రెడ్డిపై ఏమైనా చర్యలు తీసుకుంటుందా అన్నది ఇంకా స్పష్టత లేదు.

## 10 మంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు జంప్!

(మొదటి పేజీ తరువాయి)

ఓ పదిమంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ గూటికి వచ్చేసారు. ఉన్నది ఇంకా 26 మంది మాత్రమే. మరో పదిమందిని లాగేస్తే గులాబీ పార్టీకి ప్రతిపక్ష హోదా పోతుందన్నది రేవంత్ పంతంగా తెలుస్తోంది. ఆపరేషన్ బీఆర్ఎస్ ప్రారంభించినప్పుడే ఆ పార్టీని ఖతం చేయాలని రేవంత్ గట్టి ప్రయత్నాలు చేశారు. చాలామంది ఎమ్మెల్యేలను ఆకర్షించారు. కానీ గులాబీ పార్టీ పెద్దలు అప్రమత్తమయ్యారు. ఒకవైపు డ్యామేజ్ కంట్రోల్ చేస్తూనే.. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయితే సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు విచారించిన స్పీకర్ ఒక వ్యూహం ప్రకారం వారిపై అనర్హత వేటు పిటిషన్లను కొట్టివేశారు. అయితే ఇప్పుడు అనర్హత వేటు భయం పోవడంతో గులాబీ పార్టీ నుంచి మరో పదిమంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ గూటికి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది.

**కాంగ్రెస్కు పెరిగిన బలం**

వాస్తవానికి మొన్నటి మున్సిపల్ ఎన్నికల వరకు కాంగ్రెస్ పార్టీ బలహీనంగా ఉందన్న ప్రచారం నడిచింది. కానీ రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. అన్నిచోట్ల సత్తా చాటింది. కాంగ్రెస్ పట్ల తెలంగాణ ప్రజలు సానుకూలంగా ఉన్నట్లు స్పష్టమైంది. అందుకే ఇప్పుడు గులాబీ పార్టీలో ఉన్న ఎమ్మెల్యేలు ఒక రకమైన కలవరం ప్రారంభమైంది. అందుకే వారంతా పార్టీని వీడడమే మేలన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీ పావులు కదిపితే.. వచ్చే ఎన్నికల్లో టికెట్లకు భరోసా ఇస్తే మాత్రం ఎమ్మెల్యేలు హస్తం గూటికి రావడం ఖాయమని తేలుతోంది.

**బీఆర్ఎస్ కష్టం**

పైగా గులాబీ పార్టీ పరిస్థితి ఏమంత బాగాలేదు. కెసిఆర్ ఫాంహౌస్ దాటి రావడం లేదు.. కేటీఆర్ సైతం ట్వీట్లతో సరిపెడుతున్నారు. కనీసం కవిత దూకుడు ముందు కూడా నిలబడలేక పోతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే ఆ పార్టీ మరింత బలహీన పడటం ఖాయం. అయితే ఈ పరిస్థితిని గమనిస్తున్న గులాబీ పార్టీ నేతలు పార్టీకి గుడ్ బై చెప్పడమే మేలన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఓ పదిమంది వరకు ఎమ్మెల్యేలు జంప్ చేస్తే బిఆర్ఎస్ పార్టీకి ప్రతిపక్ష హోదా మిస్ అయ్యే అవకాశం ఉంది. సీఎం రేవంత్ రెడ్డికి కూడా కావాల్సింది అదే. అందుకే శరవేగంగా పావులు కదుపుతున్నట్లు సమాచారం. మొత్తానికైతే తెలంగాణ రాజకీయాల్లో మరోసారి జంపింగ్ మొదలుకానున్నయన్న మాట.

## అవమానంతో రగిలిపోతున్న పిఠాపురం వర్మ!

అందుకే పార్టీ హై కమాండ్కు స్పష్టమైన సంకేతాలు పంపుతున్నారు. పార్టీలో ఇక ఉండడం కష్టమేనని.. తప్పులు సరి చేస్తే చేయండి.. లేకుంటే పార్టీలో కొనసాగలేనని సంకేతాలు పంపుతున్నారు. నిన్ననే అధికారిక కార్యక్రమంలో చంద్రబాబుకు అవమానం జరిగిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు ఫోటో చిన్నది పెట్టడాన్ని సహించుకోలేకపోయారు. విలువ లేని చోట ఉండలేమని.. గౌరవం లేని చోట గడపలేమంటూ సరికొత్త నినాదంతో అధికారిక కార్యక్రమం నుంచి దూరమయ్యారు. అయితే అది పార్టీకి ఒక సంకేతం అని.. పిఠాపురంలో పరిస్థితి దిగజారుతోందని చెప్పడానికేనని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**బలమైన నాయకుడిగా ముద్ర..:** పిఠాపురంలో బలమైన నాయకుడు వర్మ. 2014లో టిడిపి టికెట్ ఇవ్వకపోవడంతో ఇండిపెండెంట్గా పోటీ చేసి గెలిచారు. 2019లో జగన్ ప్రభంజనంలో ఓడిపోయారు. కానీ 2024 ఎన్నికల్లో మాత్రం కచ్చితంగా గెలవగలిగే నియోజకవర్గం గా పిఠాపురంలో తీర్చిదిద్దారు. అయితే ఇంతలో పవన్ కళ్యాణ్ ఆ నియోజకవర్గంలో పై ఫోకస్ పెట్టారు. పొత్తులో భాగంగా అడిగేసరికి పవన్ కళ్యాణ్ కు ఇవ్వక తప్పలేదు. అయితే కూటమి గెలిచిన మరుక్షణం నామినేటెడ్ పదవి ఇస్తామని వర్మకు ఆఫర్ చేసినట్లు అప్పట్లో ప్రచారం జరిగింది. వర్మ సైతం సీట్ త్యాగం చేయడమే కాదు పవన్ కళ్యాణ్ విజయం కోసం కృషి చేశారు.

**ఫలితాల తర్వాత మారిన పరిణామాలు..:** అయితే ఎన్నికల ఫలితాల తర్వాత పిఠాపురంలో పొలిటికల్ సీన్ మారింది. వర్మను సైడ్ చేయడం ప్రారంభించారు. అదే సమయంలో వర్మ కు కూటమి నుంచి ఎటువంటి పదవి దక్కలేదు. ఎమ్మెల్సీలతో పాటు రాజ్యసభ పదవులు భర్తీ చేసిన సమయంలో మాత్రమే వర్మ పేరు వినిపిస్తోంది. అధికారిక కార్యక్రమాల్లో సైతం వివక్ష కొనసాగుతోంది. పలుమార్లు వర్మ అసహనం వ్యక్తం చేశారు కూడా. అయితే ఈ క్రమంలో జనసేన నుంచి కూడా వర్మ విషయంలో కొన్ని రకాల కామెంట్స్ వినిపిస్తూ వచ్చాయి. అయితే

# అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో ఘనంగా మహిళాదినోత్సవ వేడుకలు..

## ఉచితఅంబులెన్స్ సేవలను ప్రారంభించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్..






**మియాపూర్ ప్రభాత సూర్య :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మియాపూర్ డివిజన్ పరిధిలో అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అట్టేపల్లి రామప్రభు, పురుషోత్తం ఆధ్వర్యంలో మహిళల కోసం విశేష కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. గత 15 రోజులుగా మియాపూర్ పరిధిలోని వివిధ కాలనీలలో మహిళల కోసం వినోదాత్మక గేమ్స్ , ప్రతిభా పోటీలు నిర్వహించి మహిళలలోని ప్రతిభను వెలికితీయడానికి ప్రత్యేక ప్రయత్నం చేశారు. ఈ పోటీలలో విజేతలకు మొత్తం 24 మొదటి బహుమతులు (ప్రతి ఒక్కరికీ రూ. 5,000 విలువైన బహుమతి) మరియు 24 రెండవ బహుమతులు (ప్రతి ఒక్కరికీ రూ. 3,000 విలువైన బహుమతి) అందజేశారు. అదనంగా పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు ప్రోత్సాహకంగా చీరలను పార్టిసిపేషన్ బహుమతులుగా 800 వందలు మందికి అందజేసా రు. మహిళ మహారాణి మహిళ సంకల్పిస్తే ఏదైనా సాధ్యం అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమం మియాపూర్‌లోని ప్రగతి ఎంక్లేవ్ కమ్యూనిటీ హాల్ లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అత్యంత వైభవంగా జరిగింది. కార్యక్రమంలో బహుమతి ప్రదానోత్సవం మరియు విందు కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఇదే సందర్భంగా మియాపూర్ ప్రాంత ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని ఉచిత అంబులెన్స్ సేవలను ప్రారంభించారు. ఈ సేవను హైడ్రా కమిషనర్ రంగనాథ్ చేతుల మీదు గా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైడ్రా కమిషనర్ రంగనాథ్, ప్రిన్సిపల్ కమిషనర్ ఇన్కమ్ ట్యాక్స్ కె మధుసూ దన్, అర్జున అవార్డు గ్రహీత జీవంజీ దీప్తి, డాక్టర్ జె బి రావు మియాపూర్ లా అండ్ ఆర్డర్ ఎస్.ఐ వెంకటేష్, కిమ్స్ ఆసుపత్రి గైనకాలజిస్ట్ డాక్టర్ కావ్య ప్రియ, మియాపూర్ జడ్పీహెచ్ఎస్ ప్రిన్సిపాల్ వసుంధర, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చంద్రిక ప్రసాద్ బోయిని మహేష్ యాదవ్, నిమ్మల రామకృష్ణ గౌడ్, మోహన్ ముదిరాజ్, మువ్వ సత్యనారాయణ, పురుషోత్తం యాదవ్, ఓం ప్రకాష్, కృష్ణ పటేల్, డిఎస్ ఆర్ కె ప్రసాద్, బాబ్జి, సుధీర్, వినయ్ ముదిరాజ్, శ్రీకాంత్ యాదవ్, తదితర ప్రముఖులు ఏ ఆర్ పి టీం సభ్యులు, అట్టేపల్లి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. దాదాపు 1300 మంది ఈ కార్యక్రమంలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా అట్టేపల్లి రామప్రభు మాట్లాడు తూ, మహి ళలు సమాజ అభివృద్ధికి పునాది, మహిళ సాధికారతే దేశ అభివృద్ధికి మార్గం అని తెలిపారు. ఇంత భారీ స్థాయిలో మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవం తం చేయడం తనకు ఎంతో ఆనందంగా ఉందని పే ర్కొంటూ, పాల్గొన్న ప్రతి మహిళకు ధన్యవా దాలు తెలియజేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.



## పాశమైలారం మల్లన్న జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్చెరు, మార్చి 15,ప్రభాత సూర్య :** ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని పాశమైలారం గ్రామంలో ఆదివారం నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవంలో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే జాతరలు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలని అన్నారు. దేవాలయాల అభివృద్ధికి ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇస్నాపూర్ మున్సిపల్ చైర్మన్ మోటే సుమలత, మాజీ జడ్పిటిసి శ్రీకాంత్ గౌడ్, గ్రామ మాజీ సర్పంచ్ మోటే కృష్ణ యాదవ్, కౌన్సిలర్లు సంధ్య నవీన్ రెడ్డి, కిషోర్ రెడ్డి, రాహుల్ రెడ్డి, సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, చందు, రాజ్ కుమార్, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతపై ప్రత్యేక అవగాహన...






**మాదాపూర్ ప్రభాత సూర్య :** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మాదాపూర్ సర్కిల్ 50 పరిధిలోని ఇజ్జత్ నగర్ బలహీన వర్గాల కాలనీలో పారిశుద్ధ్య సిబ్బంది ముమ్మర అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్వచ్ఛ ఆటోలకు చెత్తను అప్పగించని గృహాలను గుర్తించి, వ్యర్థాలను రోడ్లపై లేదా బహిరంగ ప్రదేశాల్లో వేయవద్దని నివాసితులకు స్పష్టం చేశారు. మెరుగైన వ్యర్థాల నిర్వహణ, ఆరోగ్యకరమైన వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ తమ ఇంటి చెత్తను స్వచ్ఛ ఆటోలకే ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా గుర్తించిన ఇళ్లను వెంటనే స్వచ్ఛ ఆటో సేవల పరిధిలోకి తీసుకొచ్చారు. వార్డు ఇన్‌ఛార్జ్ శ్రీనివాసరెడ్డి, ఆర్‌పీ, ఎస్ఎఫ్ఏ, కాలనీ వాసి రామచందర్ ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజల్లో అవగాహన కల్పించారు.

## ఘన నివాళులర్పించిన మాదాపూర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్....



**మాదాపూర్ ప్రభాత సూర్య:** మాదాపూర్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాఘవరెడ్డి సతీమణి మొదటి వర్ధంతి సందర్భంగా, వారి నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఉమ్మడి మాదాపూర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ పాల్గొని చిత్రపటానికిలిపూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, రాఘవ రెడ్డి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాహుల్, లక్ష్మణ్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## సిఐటీయూ నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శిగా రవినాయక్



**మిర్యాలగూడ , మార్చి 15:-( ప్రభాత సూర్య)** :నల్లగొండలో 14న జరిగిన సిఐటియు జిల్లా 13వ మహాసభలలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గా రవినాయక్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు కార్మికులను సమీకరిస్తామన్నారు. ఆయన ఎన్నిక పట్ల పలువురు కార్మిక సంఘ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రవినాయక్ మాట్లాడుతూ పాలకులు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తీవ్రంగా ఖండించారు. కార్మికుల హక్కులను హరించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. కార్మికులను ఐక్యంగా సమీకరించి సమరశీల పోరాటాలకు సిద్ధమవుతామన్నారు. కార్మికుల హక్కులు, సంక్షేమం, ఉద్యోగ భద్రత కోసం సిఐటీయూ ఆధ్వర్యంలో ఉద్యమాలను మరింత బలోపేతం చేస్తామన్నారు.




## ప్రభుత్వ పాఠశాలలను ఆదరించాలి ..టంగుటూరులో 'బడిబాట'కు విశేష స్పందన సర్పంచ్ జూకంటి అనిల్....

కరాటే ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు




**ఆలేరు, మార్చి 15 ప్రభాత సూర్య...:** ఆలేరు మండలంలోని టంగుటూరు గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలను పెంచే లక్ష్యంతో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమానికి గ్రామస్తుల నుంచి మంచి స్పందన లభించింది. ఎలగందుల రాజ్యలక్ష్మి మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం జరిగిన అవగాహన సదస్సుకు సుమారు 300 మంది తల్లిదండ్రులు, గ్రామస్తులు హాజరయ్యారు. సమావేశానికి ప్రధానోపాధ్యాయురాలు కోడం రమాదేవి అధ్యక్షత వహించి ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం, యూనిఫారాలు, డిజిటల్ బోధన వంటి సౌకర్యాలను వివరించారు. ప్రైవేట్ పాఠశాలలకు పంపే పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ జూకంటి అనిల్ కుమార్ గ్రామ అభివృద్ధికి విద్య ఎంతో అవసరమని, గ్రామంలోని పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు కృషి చేస్తానన్నారు. ఎన్నారై దాత కట్టా రాజి రెడ్డి పాఠశాల అభివృద్ధికి తల్లిదండ్రులు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు. చివరగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, కరాటే ప్రదర్శనలు సభికులను ఆకట్టుకున్నాయి.



## ఆశయంతో ఆదర్శ అవార్డుగా తీర్చిదిద్దుతా

### ఏడవ వార్డు మున్సిపల్ కార్యాలయం ప్రారంభం

### ఏడవ వార్డు కౌన్సిలర్ కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి



**చౌటుప్పల్,మార్చి 15, ప్రభాత సూర్య :** చౌటుప్పల్ మున్సిపాలిటి లోని ఏడవ వార్డును అన్ని విధాలుగా ఆశయంతో ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని ఏడో వార్డు కౌన్సిలర్ కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి తెలిపా రు. ఆదివారం చౌటుప్పల్ మున్సిపాలిటీ 7వ వార్డు నూతన కార్యాలయంను ఆదివారం ఏడవ వార్డు కౌన్సిలర్ కాసర్ల మంజులశ్రీనివాస్ రెడ్డి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఏడవ వార్డు మున్సిపల్ కార్యాలయంను ప్రజలకు అందుబా టులో నెలకొల్పడం జరిగిందని తెలిపారు. అలాగే 7వ వార్డులోని వృద్ధులు వృద్ధప్య పెన్షన్ తీసుకోనటా నికి, కాలనీ ప్రజలు తమ సమస్యలను తెలియజేయడానికి ఈ కార్యాలయం అందుబాటులో ఉంటుందని తెలిపారు. కార్యాలయంలో అనునిత్యం ప్రజలకు ఎల్లప్పుడూ తాను అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## సైబరాబాద్ లో వీకెండ్--స్పెషల్ డ్రంక్ డ డ్రైవ్..

### 262 మందిపై కేసులు...



శేరిలింగంపల్లి ప్రభాత సూర్య : సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారని సైబరాబాద్ ట్రాఫిక్ డిసిపి × రంజన్ రతన్ కుమార్ తెలిపారు.

ఈ డ్రైవ్‌లో భాగంగా 262 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. 205 ద్విచక్ర వాహనదారులు, 05 ఆటోలు, 50 కార్లు, 02 హెవీ వాహనదారులపై కేసులు నమోదయ్యాయి. బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ (బిఎసి) ఆధారంగా కేసులను వర్గీకరిస్తే ---233 మంది 36 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 200 ఎం జీ/100 ఎంఎల్ మధ్య, 19 మంది 201 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 300 ఎం జీ/100 ఎంఎల్ మధ్య, 10 మంది 301 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 550 ఎం జీ/100 ఎంఎల్ మధ్య ఆల్కహాల్ సేవించి పట్టుబడ్డారు. వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపర్చనున్నట్లు సంబంధిత పోలీసులు అధికారులు తెలిపారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు పునరుద్ఘాటించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే, భారతీయ న్యాయ సంహిత --2023లోని సెక్షన్ 105 (కల్పబుల్ హోమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ట శిక్ష 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉంది. గత వారం.. (09.03.2026--14.03.2026) లో మొత్తం 187 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు పరిష్కరించాయి. వీరిలో02 మందికి జరిమానా, జైలు శిక్ష, 23 మందికి జరిమానా, సోషల్ సర్వీస్,162 మందికి జరిమానా విధించబడినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు.



## ముత్యాలమ్మ జాతరలో ఎమ్మెల్యే బిఎల్ఆర్



**మిర్యాలగూడ , మార్చి 15:-( ప్రభాత సూర్య)** :దామరచర్ల మండల కేంద్రంలో నిర్వహించిన శ్రీ పొలిమేర ముత్యాలమ్మ తల్లి జాతర మహోత్సవంలో శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అమ్మవారిని ఆదివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ చేసి భక్తులకు మజ్జిగ ప్యాకేట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రేణుక సిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గాజుల శ్రీను, బంటు కిరణ్, అంజిరెడ్డి, నాగునాయక్, కందుల నర్సింహా రెడ్డి, గాలం వెంకన్న, మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

## అనాథ పిల్లలకు అండగా డాక్టర్ ఎస్ఎన్ఆర్ నోబుల్ చారిటీస్..



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** అనకాపల్లికి చెందిన డాక్టర్ ఎస్ఎన్ఆర్ నోబుల్ చారిటీస్ ఆధ్వర్యంలో ఆదివారం కేపీహెచ్‌బీ కాలనీలోని అనాథ శరణాలయాల్లో నిత్యావసర సరుకులు, తినుబండారాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి శరకడం నూకరాజు, సెక్రటరీ జయలక్ష్మి పాల్గొని విద్యార్థులు, చిన్నారులకు కావాల్సిన వస్తువులను అందజేశారు. ఏఎంఏఎల్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్, రసాయన శాస్త్ర పుస్తక రచయిత శరకడం నూకరాజు విద్యార్థులకు భవిష్యత్తు ప్రణాళికలపై దిశానిర్దేశం చేశారు. పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో చీర్స్ ఫౌండేషన్ ప్రతినిధి అశోక్, ఆంగ్ల ఉపాధ్యాయురాలు హేమలత తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం డబ్బులుశీటాయి కానీ ఫీజు బకాయిలకు డబ్బులు ఉండవా ?

### ఇందిరా పార్క్ వద్ద జరిగిన ఫీజు దీక్ష కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల లింగం గౌడ్



**మాడుగుల పల్లి// ప్రభాత సూర్య (మర్చి 15)ప్రతినిధి :** పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలన్నింటినీ విడుదల చేయాలని కోరుతూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గొడుగు మహేష్ యాదవ్ అధ్యక్షతన ఇందిరా పార్క్ వద్ద చేపట్టిన ఫీజు దీక్ష కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ హాజరైనట్లు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్ పేర్కొన్నారు. విద్యార్థుల ఉద్దేశించి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఈ యొక్క రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్లు కాంట్రాక్టర్లకు ఉన్న బకాయిలు చెల్లిస్తూ దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యార్థులకు మాత్రం ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వడంలో జాప్యం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టు పేరుతో గాంధీ విగ్రహం కడతానికి డబ్బులు ఉంటాయి గాని 22 లక్షల మంది పేద విద్యార్థుల ఉపకార వేతనాలు చెల్లిస్తానికి మాత్రం డబ్బులు ఉండవా అని లింగం గౌడ్ ప్రశ్నించారు. ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వని ఎడల రాష్ట్ర అసెంబ్లీని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాడికొండ విక్రం కనకాల శ్యాము కురుమ బొల్లేపల్లి స్వామి గౌడ్ కొప్పుల చందు బండి గారి రాజు నాగరాజుగౌడ్ సురేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.







# శిల్పారామంలో సందర్శకులను ఆకట్టుకుంటున్న గాంధీ శిల్ప బజార్ హస్తకళ ప్రదర్శన....

మాదాపూర్ ప్రభాత సూర్య : శిల్పారామం మాదాపూర్ లో డెవలప్మెంట్ కమీషనర్ హ్యాండీక్రాఫ్ట్స్, మినిస్ట్రీ అఫ్ టెక్స్టైల్స్, గవర్నమెంట్ అఫ్ ఇండియా మరియు ఆంధ్ర ప్రదేశ్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ వారి సంయుక్త నిర్వహణలో నిర్వహిస్తున్న గాంధీ శిల్ప బజార్ హస్తకళా ఉత్సవం సందర్శకులను ఆకట్టుకుంటుంది. గోండ్ పెయింటింగ్, మంగళగిరి చీరలు, క్రిస్టల్స్ , ముత్యాలు, కార్పెట్స్, లక్క బ్యాంగిల్స్, సవర పెయింటింగ్, జ్యూట్ బ్యాగ్స్, చెన్నపట్నం బొమ్మలు, డ్రై ఫ్లవర్స్ మరి ఎన్నో హస్తకళా ఉత్పత్తులు సందర్శకులకు అందుబాటులో ఉన్నాయి. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం నాడు హిందూ సేవ సమితి వెంకట రాధా కృష్ణ ఆధ్వర్యం లో "వందేమాతర మహోత్సవం " సంగీత నృత్య ప్రదర్శనలు జరిగాయి. వందేమాతరం గేయానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రతినిధి, మాజీ కేంద్ర మంత్రి సముద్రాల వేణుగోపాల చర్య , తెలంగాన రాష్ట్ర బీజేపీ ప్రెసిడెంట్ మాజీ ఏమ్మెల్సీ రామ చంద్ర రావు మరియు వానిపల్లి శ్రీనివాస రెడ్డి రంగారెడ్డి జిల్లా బీజేపీ ప్రెసిడెంట్ ముఖ్య అతిధులుగా విచ్చేసారు.

# అంబేద్కర్ స్ఫూర్తితో కాన్షీరామ్ సమాజంలో మార్పు కోసం ఉద్యమించారు :ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ మార్చి 25:-( ప్రభాత సూర్య) బహుజన సమాజ్ పార్టీ (బిఎస్పి) వ్యవస్థాపకుడు, దళిత, వెనుకబడిన వర్గాల హక్కుల కోసం పోరాడిన నాయకుడు కాన్షీరామ్ అని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ అని నివాళులర్పించారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని నార్కట్ పల్లి - అద్దంకి స్టేట్ హై వే వై జంక్షన్ వద్ద పలు సంఘాల నాయకులతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాన్షీరామ్ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఆశయాల నుండి స్ఫూర్తి పొంది, సమాజంలో మార్పు కోసం ఉద్యమించారన్నారు. బహుజనుల (దళిత, వెనుకబడిన, మైనారిటీ వర్గాలు) సంక్షేమం కోసం 1984లో బిఎస్పీని స్థాపించి, ఓటు మనది - సీటు మనది అనే నినాదంతో రాజకీయాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చారన్నారు. సామాజిక న్యాయం కాకూడదు, సామాజిక పరివర్తన కావాలని ఆయన నమ్మారు, అంటే పాలకులను మార్చ డం ద్వారానే సమాజం మారుతుందని బోధించా న్నారు.మనం ఓట్లు వేయడమే కాదు, ఓట్లు వేయించుకునే స్థాయికి ఎదగాలని చెబుతూ, అణగారిన వర్గాలను ఏకం చేసి, ఉత్తరప్రదేశ్‌లో బహుజన ప్రభుత్వాన్ని తీసుకురావడంలో కీలక పాత్ర పోషించార న్నారు. జీవితాంతం వివాహం చేసుకోకుండా, స్వార్థం



లేకుండా బహుజనుల ఆత్మగౌరవం కోసం బతికిన మహనీయుడని ఆయనకాన్షీరామ్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్తూ, సమానత్వం, గౌరవం కోసం పోరాడటమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళు లన్నారు. కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ నూకల వేణుగోపాల్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుకూరు బాలు, కౌన్సిలర్ ఎ.అశోక్ నాయక్, బిసి విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మారం శ్రీనివాస్, దాసరాజు జయరాజు, మాలమహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి, ముండ్లగిరి కాంతయ్య, నాగేష్, వైహెచ్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వజ్జగిరి అంజయ్య, డిఎస్పి నాయకులు తరి ఎల్లయ్య, మాజీ కౌన్సిలర్ ఎస్కె.జానీ, దళిత బహుజన సంఘాల నాయకులు మొండికత్తి లింగయ్య , రవిరాల అంజయ్య, ఎండి.ఫారుఖ్, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా చరిత శ్రీ హాస్పిటల్ ప్రారంభం- డాక్టర్ పెండెం శంకర్



**నల్గొండ ప్రభాత సూర్య :** నల్గొండ పట్టణ కేంద్రం బొట్టుగూడ నటరాజ్ థియేటర్ ఎదురుగా ఆదివారం డాక్టర్ పుల్లారావు, డాక్టర్ పెండెం శంకర్ ఎంబిబిఎస్ ఎండి జనరల్ ఫిజీషియన్, డయాబెటిలజిస్ట్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి మాట్లాడారు. పట్టణ కేంద్రంలో బస్టాండ్ ప్రతి సమీపంలో ఉన్నందున రవాణా రోగులకు సౌకర్యం ఉన్నందువలన ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని కోరారు. ఈ యొక్క హాస్పటల్ ప్రత్యేకతలు డాక్టర్ పెండెం శంకర్ ఎంతో అనుభవం కలిగి ఎంతో నిరుపేదలకు వైద్య సహాయం చేశారు, హాస్పిటల్లో అన్ని సౌకర్యాలు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పరికరాలు కలవని రక్త,మూత్ర, డయాబెటిస్ మొదలైన పరీక్షలు చేయబడునని ఎలాంటి అనారోగ్య సమస్య ఉన్న డాక్టర్ని సంప్రదించి తమ చికిత్స,సలహాలు ద్వారా నయం చేసుకోవాలని పట్టణ, గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంతేకాకుండా డాక్టర్ ప్రవీణ్ కుమార్ జనరల్ సర్జన్ ఎన్నో అరుదైన శస్త్ర చికిత్సలు చేసి రోగులకు వైద్య సేవలు అందించారని మా యొక్క హాస్పటల్ సంప్రదించి వైద్య సేవలు గురించి తెలుసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, హాస్పటల్ సిబ్బంది,పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడు మృతి



**మాడుగుల పల్లి ప్రభాత సూర్య (మర్చి 15)ప్రతినిధి :** మాడుగుల పల్లి మండలం ?చెరువుపల్లి గ్రామం లో విషాదం: ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి పడి కొమ్మగోని సైదులు మృతి చెందాడు మృతుని ఇంట తీవ్ర విషయం నెలకొంది మృతుని వయసు 62 సం, మృతుడు తాటి చెట్లు ఎక్కుకొని కల్లు గీసి జీవనం సాగిస్తున్నాడు మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుకుంటూ

## డాక్టర్ జాకీర్ హుస్సేన్ నివాసంలో ఇఫ్తార్ విందు



**నల్గొండ ప్రభాత సూర్య :** నల్గొండ పట్టణ ప్రముఖ డాక్టర్ జాకీర్ హుస్సేన్ నివాసంలో ఏర్పాటుచేసిన ముస్లిం సోదరుల కు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు ఆదివారం సాయంత్రం అత్యంత వైభవంగా జరిగింది. రంజాన్ మాసం పురస్కరించుకొని ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు విరమించి, ముస్లింలు మత సామరస్యాన్ని చాటారు.ఈ సందర్భంగా డాక్టర్ జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ రంజాన్ పండుగ సోదరభావానికి, క్రమశిక్షణకు నిదర్శనమని పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి ఉండాలని, అల్లాహ్ ఆశీస్సులు అందరికీ కలగాలని ఆకాంక్షించారు. సాయంత్రం ప్రార్థనల అనంతరం అందరూ కలిసి విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఇఫ్తార్ వేడుకను జయప్రదం చేశారు.

# కవులకి...కళాకారులకు ఎక్కడ గౌరవం లభిస్తుందో..
# అక్కడ సమాజం సుభిక్షంగా ఉంటుంది : పుల్లాభట్ల వెంకటరామశర్మ







మిర్యాలగూడ , మార్చి 15:- (ప్రభాత సూర్య) కవులన్నా..కళాకారులన్నా వారి పట్ల గౌరవ మర్యాదలను ఇస్తారో అక్కడ సమాజం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది సిరి సంపదలు, శుభాలు వర్ధిల్లుతాయి. కవిత్వాన్ని, కళలను ఆదరించే సమాజం ఎప్పుడూ ఉన్నతంగానే ఉంటుందని త్యాగరాయ జిల్లా పరిషత్ గౌరవ అధ్యక్షులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు పుల్లాభట్ల వెంకటరామశర్మ అన్నారు. రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్, మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం మిర్యాలగూడ కళాభారతి ఆడిటోరియంలో నిర్వహిస్తున్న నందినీ అవార్డ్స్ 2026 జాతీయస్థాయి పద్య నాటక సాంఘిక నాటక పోటీల ఏడో రోజు ఆదివారం సీఐటీయు డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, కెఎన్ఎమ్ డిగ్రీ కాలేజ్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ పందిరి రవీందర్ తో కలిసి జ్యోతి వెలిగించి ప్రారంభించి మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయల కాలంలో కవులకు కళాకారులకు పెద్దపీట వేశారు. ఆనాటి కాలము సస్యశ్యామలంగా కొనసాగిందన్నారు. యువతలో పేరుకుపోయిన అవినీతి ఏరులై పారుతుందన్నారు. వాటిని నివారించ గల శక్తి ఒక్క నాటికల ద్వారానే తప్ప మరో మార్గం లేదన్నారు. ఎన్నో వ్యయ ప్రయాసాలకులోనై వారం రోజులుగా జాతీయస్థాయి పద్య, సాంఘిక నాటిక పోటీలను నిర్వహిస్తున్న కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. మున్ముందు కూడా ఇలాంటి కార్యక్రమాలు జరగాలని అందుకు ప్రభుత్వం తరఫు నుండి కూడా చేయూత అందించాలి. ఏ ఒక్కరో పూనుకుంటే కొనసాగే కార్యక్రమాలు కాదు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి కార్యక్రమాలకు పెద్దపీట వేయాలని సమాజంలో ఉన్న చెడు తొలగి మంచి రావాలంటే ఇటువంటి ఎంతో అవసరం అన్నారు. టీజీవి కళాక్షేత్రం కర్నూలుచే సై సై సైరా నరసింహారెడ్డి పద్య నాటకం చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది. తర్వాత రౌతు అప్పలనాయుడు కల్చరల్ ట్రస్ట్ గ్రామం పెద్దమేరంగి పార్వతీపురం మన్యం జిల్లా వారు నటించిన యమతీర్పు సాంఘిక నాటికను ప్రదర్శించారు. నటీనటులకు సాంకేతిక నిపుణులకు అతిధులచే శాలువాలతో సన్మానించి ప్రోత్సాహక బహుమతులను షీల్డ్ లను అందజేశారు.యమతీర్పు సాంఘిక నాటిక కళాకారులకు ప్రోత్సాహక బహుమతి లను అందజేసిన మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు కార్యక్రమంలో మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం వ్యవస్థాపక అధ్యక్షులు తడకమళ్ళ రామచంద్రరావు,అధ్యక్షులు రామావతారం, ప్రధాన కార్యదర్శి పులి కృష్ణమూర్తి శర్మ, కోశాధికారి వెంకటలక్ష్మీనారాయణ శర్మ, సాయిలు, సత్యనారాయణ చారి, లక్ష్మయ్య, ఎల్లయ్య, సత్యనారాయణ, శ్రీనివాసరావు, రాఘవయ్య, శైలజ, సరస్వతి, నాగమణి, ఉపేందర్, బాబురావు, వీరప్రతాప్, టంగుటూరి రాజారాం తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కాన్సిరాం జయంతి వేడుకలు

**సశీస్థాన్ నారాయణపూరశీ,మార్చి 15(ప్రభాత సూర్య):** బహుజన రాజ్య స్థాపన కొరకు తన జీవితాన్ని త్యాగం చేసిన స్వర్గీయ మాన్యశ్రీ కాన్షీరాం 92వ జయంతి సందర్భంగా, చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో, బహుజన నాయకులు ఏర్పుల సాయి కుమార్, న్యాయ విద్యార్థి ఉప్పల పెల్లి బాలు, జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూటికి ఎనభై శాతం ఉన్నటువంటి బహుజనులు ఏకమైతే బహుజన రాజ్యం వస్తుందని, మనువాదుల మెడలు వంచడానికి, నీలి జెండా బట్టి, ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో, నాలుగుసార్లు మహిళను, ముఖ్యమంత్రి చేసిన ఘనత, మహనీయుడు కాన్షిరం ని వారన్నారు.రానున్నది బహుజన రాజ్యంలో, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలు, అంతా ఏకమై బహుజన రాజ్యంలో భాగస్వాములు కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 12వ వార్డులో గుంతలుగా మారిన రోడ్లపై మరమ్మతులు: కౌన్సిలర్. సౌజన్య



**పెబ్బేరు మార్చి 15 ప్రభాత సూర్య :** పెబ్బేర్ మున్సిపాలిటీలో 12వ వార్డు ఆర్కే నగర్ లో ఆదివారం వనపర్తి ప్రధాన రహదారి నుండి పాత ఎన్ హెచ్ 7 లింకు రోడ్డు గవర్నమెంట్ హాస్పిటల్ కి వెళ్లే రహదారిలో ప్రమాదం జరగకుండా మట్టి వేసి చధును చేయడం జరిగిందని 12 వార్డు కౌన్సిలర్ సౌజన్య దిలీప్ కుమార్ రెడ్డి అన్నారు. కౌన్సిలర్ సౌజన్య మాట్లాడుతూ హై స్కూల్ దగ్గర మరియు ఆంజనేయస్వామి గుడి దగ్గర గుంతలకు మొర్రం కొట్టించి రోడ్డు చదును చేయడం జరిగిందని తెలిపారు వార్డ్ ప్రజల సమస్యలపై గెలిచిన కొద్ది రోజులలోనే దృష్టి పెట్టి ప్రజల సమస్యలను ఒక్కొక్కటిగా తీర్చుకుంటూ అభివృద్ధిలో తనదంటూ ముద్ర వేసుకొని ముందుకు వెళ్తున్నామని అన్నారు. కాలనీ అభివృద్ధికి సహకరిస్తున్నావంటూ ప్రజలు సౌజన్య దిలీప్ రెడ్డి గారిని అభినందిస్తున్నారు.ఈ కార్యక్రమంలో శ్రీధర్ రెడ్డి బజార్ బాలకృష్ణ ఉస్మాన్, వెంకట్ రెడ్డి, మనోహర్,సురేష్, మహేష్ కుమార్. తదితరులు పాల్గొన్నారు



## గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరైన తెలంగాణ గ్రామీణ వైద్యుల సమానత్వ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాసరి నరేష్

**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి):** ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం పెద్దమునగాల గ్రామీణ వైద్యుడు తెలంగాణ గ్రామీణ వైద్యుల సమానత్వ సంఘం జిల్లా సాంస్కృతిక అధ్యక్షులు తుప్పతి శ్రీనివాస్ రావు నూతన గృహప్రవేశానికి హాజరైన తెలంగాణ గ్రామీణ వైద్యుల సమానత్వ సంఘం దాసరి నరేష్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నారాపోగు వీరభద్రం జిల్లా అధ్యక్షులు మరి నరేష్ జిల్లా ఉపాధ్యక్షులు చాపల మడుగు నాగేశ్వరావు వరంగల్ జిల్లా కార్యవర్గ సభ్యులు వింజమూరి విశ్వ ప్రకాష్ జిల్లా గౌరవ అధ్యక్షులు శీల బాలకృష్ణారెడ్డి కొణిజర్ల మండలం కార్యవర్గ సభ్యులు ధర్నాల లోకేష్ సంఘ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొనగలరు.

## తెలంగాణ ఉద్యమకారులకు ఇంటి స్థలం పెన్షన్ వెంటనే ఇవ్వాలి

ఉద్యమకారుల కమిటీలో అధికార పార్టీ నాయకులకు అవకాశం ఇవ్వకూడదు



**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి ):** తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఉద్యమకారులను గుర్తించి వారికే పెన్షన్ ఇంటి స్థలం ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుల కమిటీలో కేవలం ఉద్యమకారులకే ప్రాధాన్యత ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుల ఐక్య కార్యాచరణ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు జి కుమార్ స్వామి తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు ప్రభుత్వాన్ని కోరారు. నిన్నఖమ్మం లో శ్రీధర్ లాడ్జిలో జరిగిన తెలంగాణ ఉద్యమకారుల సమావేశం భట్టు రాజేందర్ జిల్లా కన్వీనర్ అధ్యక్షత జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులకు కాకుండా తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన ప్రొఫెసర్ కోదండరాం ప్రొఫెసర్ హరగోపాల్ వంటి వారికి ప్రాధాన్యత కల్పించాలని కోరారు. ఖమ్మం బోధన్ భూముల కూల్చివేతల్లో బాధితులకు కాకుండా 40% ప్లాట్లు అర్హత లేని వారికీ ఇచ్చారని నిజమైన బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కేవి కృష్ణారావు తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ఖమ్మం జిల్లా చైర్మన్ పాలకుర్తి కృష్ణ ములక సురేష్ సీనియర్ ఉద్యమకారుడు అర్వపల్లి విద్యాసాగర్ సీనియర్ ఉద్యమకారుడు ప్రభాకర్ చారి హాజరై ప్రసంగించారు.

## శ్రీ సరస్వతి శిశు మందిర్ ప్రథమ వార్షికోత్సవం





**నల్గొండ ప్రభాత సూర్య:** నల్గొండ పట్టణం రవీంద్ర నగర్ చిన్న వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్ సమీపం లో ఉన్న శ్రీ సరస్వతి శిశు మందిర్ స్కూల్ లో ఆదివారం ప్రథమ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవం కు ముఖ్య అతిథిలు గా వై. అశోక్ రెడ్డి ఆర్డీవో నల్గొండ, రాగిరెడ్డి మంగారెడ్డి శ్రీ సరస్వతి విద్యాపీఠం నల్గొండ విభాగ్ అధ్యక్షులు, గార్లపాటి వెంకటయ్య శ్రీ సరస్వతి విద్యాపీఠం తెలంగాణ ప్రాంత పాలకమండలి సభ్యులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం మాట్లాడారు. నర్సరీ నుండి ఏడవ తరగతి వరకు తరగతులు నిర్వహిస్తున్నందుకు మొదటగా అభినందనీయం అని తెలిపారు. నాణ్యమైన విద్య, భారతదేశ సాంస్కృత, సాంప్రదాయాలతో నైతిక విలువలు నేర్పుతూ, కార్యక్రమాలు నిర్వహిస్తూ, విద్యార్థుల ప్రతిభ సృజనాత్మకతను వెలికితీస్తూ భవిష్యత్తులో మంచి పౌరులుగా తీర్చిదిద్దబడతారని తెలిపారు. విద్యార్థులకు మార్కులే కాదు జీవితంలో ఎదిగే నైపుణ్యం కావాలని గుర్తు చేశారు. స్టేజ్ మీద విద్యార్థులు సంస్కృత కార్యక్రమాలను ఎంతగానో ఆకట్టుకున్నాయి తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. రానున్న రోజుల్లో శిశు మందిర్ పాఠశాలను రాములబండ వద్ద 5 ఎకరాల సహాయంతో విస్తృతంగా చేస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ చే పలు కాలనీలలో రంజాన్ తోఫా పంపిణీ...




**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** రంజాన్ మాసం పర్వదినం ను పురస్కరించుకుని ఆదివారం రోజు మియాపూర్ డివిజన్ పరిధిలోని సాయి జ్యోతి నగర్ కాలనీ, ఎం.ఎ నగర్ కాలనీ, స్టాలిన్ నగర్ కాలనీ, మక్త మహబూబ్ పెట్ విలేజ్ లో గల మసీదుల వద్ద జరిగిన రంజాన్ తోఫా కార్యక్రమాన్ని శేరిలింగంపల్లి ఏమ్ ఎల్ ఏ, పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ, మియాపూర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో హైదర్నగర్ మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, శేరిలింగంపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ లయన్ శ్రీ డి.ఎస్.ఆర్.కె ప్రసాద్ లతో పాటు మియాపూర్ డివిజన్ నాయకులు కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ మరియు ప్రసాద్స్ ఫౌండేషన్ టీమ్ సభ్యులు భాష, రవి, సురేందర్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, వెంకట్రావు, ఎం ఆర్ కె చౌదరి, దోప్పలపూడి వినోద్ చౌదరి ,శ్రీను, శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, తులసి, పవన్, బాలు, చిన్న, బొజ్జ రవికుమార్, సతీష్, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), పవన్, అభిజిత్, రాము, యశ్వంత్ లో పాల్గొన్నారు.

## ఏదులాపురంలో ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ



**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి):** ఖమ్మం జిల్లా ఎదులాపురం మున్సిపాలిటీ 13వ వార్డులో మజీద్ -ఏ-మదీనా కమిటీ రాజ్యాంగ పరిరక్షణ వేదిక కమిటీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు సోదరీమణులకు రంజాన్ పండుగ తోఫా పంపిణీ కార్యక్రమం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు 13 వార్డు కౌన్సిలర్ బైరు కోటేశ్వరరావు 9వ వార్డు కౌన్సిలర్ కందుకూరి వెంకటనారాయణ 8 వార్డ్ కౌన్సిలర్ సుశీల తనయుడు సంగాని వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు మెండెం వెంకటేష్ యాదవ్ పాలేరు రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఇన్చార్జ్ షేక్ నజీరుద్దీన్ మజీద్ అధ్యక్షులు మొహమ్మద్ మోయిన్ 13వ వార్డు రాజ్యాంగ పరిరక్షణ వేదిక అధ్యక్షులు షేక్ జాఫర్ రాజ్యాంగ పరిరక్షణ వేదిక ప్రధాన కార్యదర్శి జానీ ఖాన్ పఠాన్ వార్డు షేక్ జాఫర్ పఠాన్ జానీ ఖాన్ షేక్ యాసిన్ షేక్ అబ్దుల్ జబ్బర్ షేక్ మౌలాలి షేక్ జానీ మియా మొహమ్మద్ అప్సర్ మొహమ్మద్ మోయిన్ షేక్ మస్తాన్ ఎండి వాజిద్ కాశ బోయిన శ్రీనివాసరావు సోమ సత్యనారాయణ గంగిశెట్టి కొండల్ మువ్వా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వెనక్కి నేట్టబడుతున్నామా



సంస్థాన్ నారాయణపురం, మార్చి 15(ప్రభాత సూర్య): వెనక్కి వెళు_న్నామా ముందుకు వెళ్తున్నామా మళ్లీ తిరిగి తిరిగి వెనకటికే వెళుతున్నామా కాలచక్రం తిరుగుతున్నట్టుగా ఇరాన్ ఇజ్రాయిల్ అమెరికా యుద్ధం ప్రభావం ఇంతలా సంక్షోభం ఏర్పడుతుందని ఊహించని పరిణామమే ఇప్పటికేవంట గ్యాసు, డిజిల్, పెట్రోల్ ధరలు ఆకాశాన్నింటి పేద బతుకులను బుగ్గి చేస్తుంటే ఇప్పుడు మరింత అందనంత దూరంలో తిష్ట వేసి కూర్చోనేలాగా ఉంది పరిస్థితి ఇప్పటికే సామాన్యుడి నడ్డి విరిగి గుదిబండల మారి బంగారానికి రెక్కలొచ్చి సామాన్యుడు కొనకుండా చేస్తే నిత్యవసర సరుకుల ధరలు ఉట్టిమీద కూర్చుంటే ఎడ్ల బతికేది ఎట్లా సంసారసాగరం ఈదేది ఇప్పటికే కల్తీ వ్యవస్థలో అవస్థలు పడుతున్నాము నీ రంగు వేరు నా రంగు వేరు అని రంగుల కుంపటిలో అగ్గి రాజేస్తున్నాము ప్రగతి పథంలో ఇంకా అభివృద్ధి చెందుతున్నట్టుగా కనిపిస్తున్నాము యుద్ధం ఏదైనా బలి అయ్యేది సామాన్య ప్రజలే రాజకీయ కుట్ర ఏదైనా బలి అయ్యేది పేద ప్రజలే బాలు కత్తుల

# యరగండ పల్లి గ్రామపంచాయతీ సిబ్బందికి వైద్య పరీక్షలు



**మర్రిగూడ మార్చ్ 15 ప్రభాత సూర్య :** మండలంలోని ఎర్రగండ్లపల్లి గ్రామపంచాయతీ సిబ్బందికి ఆదివారం రోజున గ్రామ సర్పంచ్ వల్లముల సంతోష్ యాదవ్ వైద్య పరీక్షలు చేయించారు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ, ప్రణాళికలో భాగంగా ఆదివారం సిబ్బందికి వైద్య పరీక్షలు చేయించారు ఈ కార్యక్రమంలో జిపి, సిబ్బందికి శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కృష్ణమ్మ, పంచాయతీ కార్యదర్శి శ్రవణ్, వార్డు సభ్యులు ముద్దం వెంకటయ్య, ఉప్పునూతల అబ్బయ్య, వల్లముల యాదయ్య, అందుగుల శీను, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీశైలం, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా ఆమ్ ఆద్మీ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, కో కన్వీనర్ గా పసుమర్తి శ్రీనివాస్



**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి):** తెలంగాణా ఇన్ ఛార్జ్ ప్రియాంక కక్కర్ ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ స్పోక్ పర్సన్ సుప్రీం కోర్టు లాయర్ అదేశాలు ప్రకారం తెలంగాణా రాష్ట్ర ఆమ్ ఆద్మీ పార్టీ కమిటీ రాష్ట్ర కన్వీనర్ హేమ సుదర్శన్ జిల్లోజు వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్రా రాము గౌడ్ స్టేట్ జనరల్ సెక్రటరీ షేక్ అన్సారీ ఖమ్మం జిల్లా కమిటీ ని నియమించారు. నేలకొండపల్లి కి చెందిన పసుమర్తి శ్రీనివాస్ ను డిస్ట్రిక్ట్ కో కన్వీనర్ గా నియమించారు. ఈ సందర్భంగా పసుమర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర కమిటీ ధన్యవాదములు తెలుపుతూ జిల్లా ప్రజా సమస్య ల పై నిరంతరం పోరాడుతానని ఖమ్మం జిల్లా లో ముగ్గురు మంత్రులు జిల్లా అభివృద్ధి లో విఫలం అయ్యారని ప్రజలు ఇబ్బంది పడుతున్న పట్టించుకోవడం లేదని ప్రతి సమస్య పరిష్కారం అయ్యేవరకు పోరడుతానని వెలుగుమట్ల బాధితుల కోసం కోర్టును ఆశ్రయిస్తామని త్వరలో జిల్లా మొత్తం అన్నిమండలల్లో కమిటీలు ఏర్పాటు చేసి పార్టీ ని బలోపేతం చేస్తానని మీడియా కు తెలిపారు.

# 11 వ డివిజన్‌లో ఇఫ్తార్ విందు ఏర్పాటు - పాలకూరి సుమలత సంతోష్ కుమార్ గౌడ్ కార్పొరేటర్

**నల్గొండ ప్రభాత సూర్య :** నల్గొండ పట్టణంలోని 11వ డివిజన్‌లో కతాల్ గూడ అర్బన్ కాలనీలో వెళ్ళు విరిసిన మతసామరస్యం. ఈరోజు మస్జిద్- ఏ- బిస్మిల్లా ప్రాంగణంలో ఆదివారం సాయంత్రం ఘనంగా దావతే ఇఫ్తార్ కార్యక్రమం నిర్వహించారు. 11 డివిజన్ కార్పొరేటర్ పాలకూరి.సుమలత సంతోష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా నల్గొండ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ మొహమ్మద్.అష్రఫ్ అలీ ఆమేర్ , పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ నాయకులు, స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.



# ఉచిత కంటి వైద్య శిబిరంలో మిని మొబైల్ హాస్పిటల్ వినియోగం

## వచ్చిన పెషేంట్లకు కంటి పరీక్షలతో పాటు సిబిపి, ఈసిజి, డిజిటల్ ఎక్స్ రే పరీక్షలు

**మునుగోడు నియోజకవర్గ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు తెలంగాణలోనే మొట్టమొదటి సాంకేతికత కలిగిన మినీ మొబైల్ హాస్పటల్ వినియోగం**

**13 వ విడత ఉచిత కంటి వైద్య శిబిరంతో పాటూ మినీ మొబైల్ ఆసుపత్రి ని ప్రారంభించిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**





**మునుగోడు, మార్చి 15(ప్రభాత సూర్య):** మునుగోడు నియోజకవర్గంలో నివసించే ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మరో అడుగు ముందుకేసి తన ప్రాంత ప్రజల ఆరోగ్యాలు బాగుండాలని దేశంలోనే మొట్టమొదటి అత్యాధునిక సాంకేతికత కలిగిన మినీ మొబైల్ ఆసుపత్రి ని వినియోగిస్తున్నారు... ఈ అత్యాధునిక సాంకేతికత కలిగిన మినీ మొబైల్ ఆసుపత్రిలో అప్పటికప్పుడు వివిధ రకాల వ్యాధి నిర్ధారక పరీక్షలు నిర్వహిస్తారు...కంటి పరీక్షలు చేయించుకోవడానికి వస్తున్న చాలా ఎక్కువ మందిలో వివిధ రకాల రుగ్మతలు ఉండడం వల్ల ఆపరేషన్లకు ఎంపిక కాకుండా వెనుతిరిగి వెళ్తున్న




పరిస్థితిని గమనించిన ఎమ్మెల్యే ఏ ఒక్కరూ ఏ చిన్న రుగ్మతతో వెను దిరిగిపోవద్దనే సంకల్పంతో వివిధ రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసి వాటి రిజల్ట్ ను వెంటనే ఇచ్చే విధంగా ఈ మినీ మొబైల్ ఆస్పత్రిని నియోజకవర్గ ప్రజల కోసం అందుబాటులోకి తీసుకొచ్చారు... ఈ మినీ మొబైల్ ఆస్పత్రిలో సి బి పి, ఈసీజీ, డిజిటల్ ఎక్స్ రే లాంటి సౌకర్యాలు ఉన్నాయి...ఇప్పటివరకు 12 ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి 9034 మందికి కంటి పరీక్షలు జరిపి 1970 మందికి సక్సెస్ ఫుల్ గా కంటి పరీక్షలు చేయించారు.. 13వ విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో మినీ మొబైల్ ఆసుపత్రి ని ఉపయోగించి ప్రజలకు అన్ని రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయిస్తున్నారు.కడుపున పుట్టిన వాళ్లే పట్టించుకోని ఈ రోజుల్లో ప్రతి కుటుంబానికి పెద్దకొడుకులా మారి తన సొంత ఖర్చుతో ఉచిత కంటి ఆపరేషన్లు చేయిస్తూ ఉచిత వ్యాధి నిర్ధారణ పరీక్షలు కూడా జరిపిస్తున్నారు.. వచ్చిన ప్రతి ఒక్క పేషంట్ కి కడుపునిండా భోజనం తినిపించి మరి తమ ఇంటి వరకు దిగబెడుతుండడంతో ప్రతి ఒక్కరూ రాజగోపాల్ రెడ్డి కి చేతులెత్తి నమస్కరిస్తున్నారు...

# బంగారు భవిష్యత్తుకు కేరాఫ్ స్మార్ట్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ

**అనుభవజ్ఞుల సూచనలతో కెరిర్ గైడెన్స్ కు దిక్సూచి**

**మధుకుమార్ - శ్రావ్యల ఆధ్వర్యంలో ఖమ్మంలో స్మార్ట్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ సేవలు సులభతరం**

**ఖమ్మం లో నూతన స్మార్ట్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ సంస్థను ప్రారంభించిన డాక్టర్ తుమ్మల యుగంధర్, మేయర్ పునుకొల్లు నీరజ**

**ఖమ్మం(ప్రభాత సూర్య ప్రతినిధి):** మీ బంగారు భవిష్యత్తుకు కేరాఫ్ స్మార్ట్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ.. అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు, డాక్టర్ తుమ్మల యుగంధర్ ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ అన్నారు.ఆదివారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్ లో రెస్ట్ ఇన్ హోటల్ ఎదురుగా నూతన స్మార్ట్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ సంస్థను. వారు ప్రారంభించి మాట్లాడారు.ఇక్కడ విద్యావేత్తల సూచనలతో కెరిర్ గైడెన్స్ కు దిక్సూచిగా ఈ స్మార్ట్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ నిలుస్తుందని నిర్వాహకులు మధుకుమార్ - శ్రావ్యల ఆధ్వర్యంలో ఖమ్మంలో స్మార్ట్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ సేవలు సులభతరంగా అందుబాటులో ఉన్నాయని ఇంటర్ విద్య అనంతరం పలు కోర్సులు స్వదేశం విదేశాలలో సైతం వీరు సంధానకర్తలుగా వ్యవహరిస్తూ చక్కటి సూచనలతో మీ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేందుకు వీరి కృషి ఉండబోతుందని వారన్నారు.ఇండియా విదేశాల్లో కూడా ఎంబిబిఎస్ ఇంజనీరింగ్ విభాగాల విద్యకోర్సు వైద్య అధ్యయనాలలో విజయవంతమైన కెరీర్‌ల వైపు విద్యార్థులను మార్గనిర్దేశం చేయడానికి వీరు అంకితభావంతో సేవలు అందించేందుకు సంసిద్ధులుగా ఉన్నారని వారన్నారు.అనంతరం స్మార్ట్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ సంస్థ అధినేతలు మధుకుమార్ - శ్రావ్యలు మాట్లాడుతూ వివిధ విద్యా రంగాలలో తమ మార్గదర్శకత్వం ఉంటుందని ఇండియా లో



ఎంబీబీఎస్ ఎం టెక్ డెంటల్ బీబీఎ నర్సింగ్ వ్యవసాయం ఎంబిఎ ఫార్మసీ వివిధ విద్యా రంగాలలో తమ సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విద్యా రుణ సౌకర్యం ఎంసెట్, /నీట్ ఎండ్-టు-ఎండ్ అడ్మిషన్ సపోర్ట్...స్కాలర్షిప్ గైడెన్స్ బిబిఎ, లిస్టడీ ఇంజనీరింగ్ ఇన్ ఉత్తరాంచల్ యూనివర్సిటీ డెహ్రాడూన్ నాక్ గ్రేడ్ ఎ ం సందీప్ కె కావేరి హిందూస్థాన్ ఎం బి బీఎస్ విద్యా కోర్సును తజికిస్తాన్ కజకిస్తాన్ ఉజ్బెకిస్తాన్ జార్జియా దేశాలలో ఉన్నత అందిపజేస్తామని అన్నారు.తాము వ్యాపార దృక్పథంతో కాకుండా తమ విద్యా సేవల ద్వారా విద్యార్థులు ఉన్నత రంగంలో రాణించినప్పుడే లభించే తృప్తి ఆత్మ సంతృప్తి మాటల్లో వర్ణించలేనిదని వారన్నారు. సందేహాలనివృత్తి కోసం, పలు సలహాలు సూచనల కోసం 9515319494, 9573135252 నంబర్లకు సంప్రదించవచ్చని వారన్నారు.

# ఇఫ్తార్ లో పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ , మార్చి 15:-( ప్రభాత సూర్య)** మిర్యాలగూడ పట్టణం 36వ వార్డ్ పెద్ద బజార్ మస్జీద్ సరాయే మీరాలం మస్జీద్ (పెద్ద మస్జిద్) లో రంజాన్ ఉపవాస దీక్షలో ఉన్న వారికి ఇఫ్తార్ విందు స్వర్ణకార్మీకుల సంఘం మాజీ అధ్యక్షుడు, కాంగ్రెస్ కౌన్సిలర్ షేక్ అబ్దుల్లా ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఇఫ్తార్ విందు నిర్వహించారు. ముస్లింలు ఏదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే కు విన్నవించారు. విందులో ముస్లింలకు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ భోజనం వడ్డించారు. కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఇఫ్తార్ లో ముస్లిమేతరులను సమరస్యాన్ని చాటడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుడిపాటి నవీన్, మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి, కౌన్సిలర్లు ఆడోతూ అశోక్ నాయక్, కె.ఇంద్రకుమార్, నాయకులు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్

## బీఆర్ఎస్ పార్టీలో భారీగా చేరిన కాంగ్రెస్ నాయకులు





**పటాన్చెరు, మార్చి 15,ప్రభాత సూర్య :** పటాన్‌చెరు నియోజకవర్గంలోని క్యాసారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు భారీ ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ మంత్రివర్యులు హరీష్ రావు, సమక్షంలో వారికి పార్టీ కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీష్ అన్న మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ ప్రజలకు మరియు కార్యకర్తలకు అండగా నిలుస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని, పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు సముచిత గౌరవం మరియు అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే బీఆర్ఎస్ పార్టీ ముఖ్య లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమాన్ని దగ్గరుండి సమన్వయం చేసిన పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులు మరియు ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై విశ్వాసంతోనే కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన ఎప్పటికీ అండగా నిలుస్తుందని ఆయన అన్నారు. మాజీ జెడ్పిటిసి గడిల శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ, తెలంగాణ అభివృద్ధికి బీఆర్ఎస్ పార్టీ చేసిన సేవలు ప్రజలకు స్పష్టంగా కనిపిస్తున్నాయని తెలిపారు. మాజీ మంత్రివర్యులు హరీష్ రావు నాయకత్వంలో పటాన్‌చెరు నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని, పార్టీలో చేరిన నాయకులు మరియు కార్యకర్తలు ప్రజల సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మల్లేశ్ గౌడ్, ధనుంజయ్ గౌడ్, అరవింద్ గౌడ్, సత్యనారాయణ గౌడ్, కార్తిక్ యాదవ్ తదితరులు తమ అనుచరులతో కలిసి సుమారు 30 మంది సభ్యులతో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్ మరియు ఇతర బీఆర్ఎస్ నాయకులు, యువకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంతపురిలో అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి భూమి పూజ

**ఆలేరు, మార్చి 15. ప్రభత్వ సూర్య:** ఆలేరు మండలం మంతపురి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత బి ఆర్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి ఆదివారం ఘనంగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నిర్ణయించిన ప్రదేశంలో వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం మరియు విద్యాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడని అన్నారు. ఆయన ఆశయాలను ప్రతి గ్రామానికి చేరవేయాలని, ముఖ్యంగా యువత ఆయన ఆలోచనలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. గ్రామ అభివృద్ధి మరియు అంబేద్కర్ గారి స్ఫూర్తిని తరతరాలకు తెలియజేయాలనే ఉద్దేశంతో విగ్రహ నిర్మాణ పనులు త్వరలో ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విగ్రహ నిర్మాణం పూర్తయిన తర్వాత గ్రామ ప్రజలకు ఇది స్ఫూర్తి చిహ్నంగా నిలుస్తుందని పేర్కొన్నారు. గ్రామ ప్రజల సహకారంతో ఏర్పాటు చేయనున్న అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి గ్రామ పెద్దలు, యువకులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు,స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సర్పంచ్ అనిల్ ప్రత్యేక చొరవతో టంగుటూరులో బడిబాట






**ఆలేరు, మార్చి 15: ప్రభత్వ సూర్య...ప్రభుత్వ :** పాఠశాలలను బలోపేతం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన బడిబాట కార్యక్రమం ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలో స్ఫూర్తిదాయకంగా కొనసాగుతోంది. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు గ్రామ సర్పంచ్ జూకంటి అనిల్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. గ్రామంలో ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు సర్పంచ్ స్వయంగా తల్లిదండ్రులను కలుసుకుని అవగాహన కల్పిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సౌకర్యాలు, నాణ్యమైన విద్య, ఉచిత పుస్తకాలు, యూనిఫారాలు, మధ్యాహ్న భోజనం వంటి అంశాలను వివరించి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరుతున్నారు. మన ఊరు -- మన బడి అనే నినాదంతో గ్రామంలోని ప్రతి పిల్లవాడు ప్రభుత్వ పాఠశాలలోనే చదవాలని సర్పంచ్ పిలుపునిస్తున్నారు. గ్రామ అభివృద్ధికి ప్రభుత్వ పాఠశాలల బలోపేతం ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమానికి టంగుటూరు ప్రభుత్వ హై స్కూల్ హెడ్‌మాస్టర్ రమా మేడం కూడా సహకరిస్తున్నారు. పిల్లలకు మెరుగైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. గ్రామంలోని పలువురు తల్లిదండ్రులు కూడా ఈ కార్యక్రమానికి స్పందించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు ముందుకు వస్తున్నారు. గ్రామస్థుల సహకారంతో టంగుటూరు ప్రభుత్వ పాఠశాల మరింత అభివృద్ధి చెందాలని గ్రామ పెద్దలు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వం చేపట్టిన బడిబాట కార్యక్రమం టంగుటూరులో విజయవంతంగా కొనసాగుతుండటం ఇతర గ్రామాలకు కూడా ఆదర్శంగా నిలుస్తుందని గ్రామస్తులు తెలిపారు

## రాజధానిలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలు

### అమరావతి గ్రామాల్లో పర్యటించిన మంత్రి నారాయణ

అమరావతి:అమరావతిలోని ఆయా గ్రామాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఏపీ మంత్రి నారాయణ వ్యాఖ్యానించారు. ఈ పనులు ప్రారంభించిన ఆరు నెలల్లోనే పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో అండర్ గ్రౌండ్ వాటర్, స్టామ్ వాటర్, వీధి దీపాలు, సిమెంట్ రోడ్లు వేస్తామని తెలిపారు. శనివారం అమరావతిలోని అనంతవరం, నెక్కలు గ్రామసభల్లో మంత్రి నారాయణ, స్థానిక ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్, సీఆర్డీఏ అధికారులు పాల్గొన్నారు. గ్రామాల్లో కల్పిస్తున్న మౌలిక సదుపాయాల గురించి గ్రామ ప్రజలకు వివరించారు. గ్రామస్తుల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ ప్రసంగించారు. మౌలిక సదుపాయాల కల్పనపై, గ్రామసభల నిర్వహణపై దృష్టిపెట్టామని చెప్పుకొచ్చారు. ఏపీ రాజధాని అమరావతి నిర్మాణంలోని పనుల్లో ప్రస్తుతం 30 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. ఈ ఏడాది జూన్ నాటికి అధికారులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నివాసాలు పూర్తి అవుతాయని స్పష్టం చేశారు. 2027 జూన్ నాటికి రాజధానిలో 360 కిలోమీటర్ల ట్రంక్ రోడ్లు,1500 కిలోమీటర్ల లేట్ అవుట్ రోడ్లు పూర్తి అవుతాయని వెల్లడించారు. అమరావతిలో శరవేగంగా ఐకానిక్ భవనాల పనులు జరుగుతున్నాయని తెలిపారు.




## రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులకు తోఫా పంపిణీ

### మైనార్టీలకు తోఫా అందజేస్తున్న బీర్ల ఫౌండేషన్ సభ్యులు

**ఆలేరు మార్చి 15 ప్రభాత సూర్య:** రంజాన్ పర్వదినం పురస్కరించుకుని ఆలేరు మండలంలోని సాయిగూడెం గ్రామంలో ముస్లిం మైనార్టీ సోదరులకు నిత్యావసర సరుకులతో కూడిన తోఫా లను పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు ఐలయ్య ఆధ్వర్యంలో, బీర్ల ఫౌండేషన్ చైర్‌పర్సన్ బీర్ల అనిత సహకారంతో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రంజాన్ పర్వదినం పరస్పర సౌభ్రాతృత్వం, ప్రేమ, ఐక్యతకు ప్రతీక అని పేర్కొన్నారు. పండుగను ఆనందంగా జరుపుకోవడానికి అవసరమైన నిత్యావసర వస్తువులను అందించడం ద్వారా ముస్లిం సోదరులకు సహాయం చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ఐకమత్యంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ అధ్యక్షులు ఎంఏ ఎజాజ్, సాయిగూడెం గ్రామ సర్పంచ్ గ్యార కవిత సంపత్, జ్ఞానేశ్వర్ ,వార్డు సభ్యులు బొడ్డు మల్లేష్, గజ్జల శేఖర్, ఉదరి రామకృష్ణ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్దెపాక ఎల్లయ్య, గంగాధరి సత్తయ్య, బొడ్డు సత్తయ్య, చింతకాయల ఆంజనేయులు, నల్లమాసా కృష్ణ, భీమగాని ప్రభు, గంగాధరి ఉపేందర్, గడిపే యాదగిరి, గంగాధరి పరమేష్, భీమగాని సాయిరాం, ముద్దెపాక వరప్రసాద్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ముస్లిం సోదరులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నరేష్ మేనకోడలు వివాహానికి పాపన్న హాజరు



**ఆలేరు, మార్చి 15(ప్రభత్వ సూర్య):** ఆలేరు పట్టణంలో దత్తారపు నరేష్ మేనకోడలు వివాహానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న మాదిగ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ యువసేన రాష్ట్ర అధ్యక్షులు మంచాల యాదగిరి, జిల్లా ఇన్‌చార్జి కూరెళ్ల రమేష్ మాదిగ, రాష్ట్ర కార్యదర్శి బైరపాక నాగరాజు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంగి స్వామి మాదిగ, ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి బొట్ల శీనన్న, ఆలేరు మండల అధ్యక్షులు ముద్దెపాక కృష్ణ, గుట్ట మండల అధ్యక్షుడు వడ్లకొండ శ్రీకాంత్, బోనగిరి మండల అధ్యక్షులు ఇటికాల బాలరాజు, పంగ దశరథ తదితరులు పాల్గొన్నారు.

## కురుమ సంఘము నూతన అధ్యక్షులు గా.. కుళ్ళ చంద్ర శేఖర్

**ఆలేరు, మార్చి 15,ప్రభాత సూర్య :** ఆలేరు మండలం బహదూర్ పెట గ్రామం లో నూతన కురుమ సంఘము ఎన్నికలు ఆదివారం బీరప్ప గుడి ఆవరణం లో పెద్ద కురుమ వస్పరి ఐలయ్య,పూజారి కుళ్ళ సిద్దులు ఆధ్వర్యంలో నూతన బహదూర్ పెట కురుమ సంఘం కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్బంగా నూతన కురుమ సంఘం అధ్యక్షులుగా కుళ్ళ చంద్ర శేఖర్, ఉపాధ్యక్షులు కర్రె సత్తయ్య, ప్రధాన కార్యదర్శి కుళ్ళ బిక్షపతి, కోశాధికారి కర్రె బాలయ్య, కార్యవర్గ సభ్యులుగా బర్మ శేఖర్,కుళ్ళ వెంకటేష్,వట్టిపల్లి సిద్దిరాజు, రాజు, వెంకటేష్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ.బహదూర్ పెట కురుమ సంఘము అభివృద్ధి ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమం లో మాజి కురుమ సంఘము జెట్టా బాలనరయ్య, కుళ్ళ సిద్దులు, వస్పరి స్వామి, వట్టిపల్లి శ్రీనివాస్, రాములు, లక్ష్మణ్,కుళ్ళ రాంనర్సయ్య,సాయిలు, జహంగీర్,కొమ్మురయ్య, తదితరులు పాల్గొన్నారు.


## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**ఆలేరు మార్చి 15. ప్రభాత సూర్య:** ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలో ప్రమాదంలో మరణించిన బొట్ల యాకుబ్ సందర్భంగా వారి కుటుంబానికి పరామర్శించి.. ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య గారి స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జలపు సురేందర్ రెడ్డి గారు 5000/- రూపాయలు ఆర్థిక సహాయం చేశారు వారి కుటుంబానికి ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాంటిస్టేట్ సర్పంచ్ దూసరి రాఘవేంద్ర గారు గ్రామ శాఖ అధ్యక్షులు బండి శ్రీనివాసులు, వార్డు సభ్యులు పార్టీ సినియర్ నాయకులు మరియు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు...



ప్రభాత సూర్య
తెలుగు జాతీయ దిన పత్రిక

సోమవారం
16-3-2026



# చర్మమా.. క్షేమమా!

చలికాలం చర్మానికి గడ్డుకాలమే. వాతావరణంలో తేమశాతం తగ్గిపోవడంతో రకరకాల సమస్యలు వస్తాయి. అయితే, కొన్ని అపోహల వల్ల చాలామంది చర్మ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తారు. వాటిని దూరం చేసుకుంటే చలికాలాన్ని గట్టెక్కినట్టే.

**ఈ కాలంలో సన్‌స్క్రీన్ లోషన్ అవసరం లేదు.**

పొరపాటు! అతినీలలోహిత కిరణాలు ఏడాది పొడవునా మన చర్మం మీద ప్రభావం చూపిస్తాయి. ఈ సీజన్‌లో ఆ తీవ్రత మరింత ఎక్కువ. కాబట్టి సున్నితమైన చర్మం ఉన్నవారు, బయటికి వెళ్లే టప్పుడు సన్‌స్క్రీన్ లోషన్ రాసుకోవడం తప్పనిసరి!

**మన చర్మానికి వేడి నీటి స్నానం ఎంతో మేలు చేస్తుంది.**

తప్పు! వేడివేడి నీళ్లు చర్మం మీదున్న ఆ కాస్త తేమనూ హరిస్తాయి. కాబట్టి చలి కాలంలో, మరీ ముఖ్యంగా పొడిబారిపోయే చర్మం ఉన్నవారు గోరువెచ్చని నీటితో స్నానం చేస్తే మంచిది. ఆపై మాయిశ్చరైజర్ రాయడం వల్ల తేమ నిలిచి ఉంటుంది.

**తగినన్ని నీళ్లు తాగితే చర్మం పొడిబారదు.**

కాదు! శీతకాలంలో దాహం వేయక పోయినా, తగినన్ని నీళ్లు తాగడం మంచిదే. కానీ నేరుగా చర్మాన్ని తాకే పొడిగాలులు, హీటర్ల నుంచి వచ్చే వేడి.. చర్మాన్ని పొడిబారుస్తాయి. ఈ సమయంలో మంచి మాయిశ్చరైజర్ చాలా అవసరం.

**పెట్రోలియం జెల్లీని మించిన మాయిశ్చరైజర్ లేదు.**

ఫ్చ్! చవకగా, తేలికగా దొరికే పెట్రోలియం జెల్లీ వల్ల ఉపయోగం లేకపోలేదు. అది చర్మంలోని తేమ ఆవిరై పోకుండా అడ్డుకుంటుంది. అంతకుమించి చర్మం ఆరోగ్యంగా, కాంతివంతంగా ఉండేందుకు.. అదనంగా తేమ దక్కేందుకు షియా బటర్ లాంటి పదార్థాలతో కూడిన మాయిశ్చరైజర్ వాడాలి.

**పెదాలు పగిలినప్పుడే లిప్ బామ్ వాడాలి.**

లేదు! చలి ఎక్కువగా ఉన్న సమయం నుంచే లిప్ బామ్ రాయడం మొదలుపెడితే, పెదాలు పగిలేంత సమస్య రానేరాదు. అప్పుడే అధరాలు.. పొడిగాలులను తట్టుకుని మృదువుగా, కాంతివంతంగా ఉంటాయి.


# అరబిక్ కాంతులు

ఇంటీరియర్ డిజైనింగ్ కొత్తపుంతలు తొక్కుతున్నది. రాజస్థానీ, ఎలిజబెత్ ఎరా, సంప్రదాయ.. ఇలా, అభిరుచిని బట్టి నచ్చిన గృహాలంకరణ పద్ధతిని ఎంచుకుంటున్నారు. తాజాగా, అరబ్ శైలి పట్ల చాలామంది ఆసక్తి చూపుతున్నారు. అందులోనూ దీపకాంతుల విషయంలో.. ఏరికోరి ఎంచుకుంటున్నారు. అరేబియన్ అలంకరణలో ఆర్భాటం ఉండదు. కానీ, తెలియని హుందాతనం తొంగిచూస్తుంది. కళాత్మకత కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. దీంతో ఇంటీరియర్ డిజైనర్లు దుబాయ్ నుంచి కూడా దిగుమతి చేసుకుంటున్నారు. సీలింగ్ ల్యాంప్‌లు, షాండిలియర్స్, టేబుల్ ల్యాంప్స్.. దేని అందం దానిదే. యాంటిక్ లాంతర్ల కోసమైతే ఎంతైనా వెచ్చించడానికి సిద్ధపడుతున్నారు.









# కొబ్బరితో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు

పచ్చి కొబ్బరి..! కొందరు ఈ పచ్చికొబ్బరిని చాలా ఇష్టంగా తింటారు. అల్పాహారాల్లో వేసుకునే చట్నీగా, తీపి వంటకంగా పచ్చికొబ్బరిని వినియోగిస్తుంటారు. అయితే కొంతమంది మాత్రం దగ్గు వస్తుందని, బరువు పెరుగుతామని, ఒంట్లో చెడు కొవ్వు పెరుగుతుందని భయంతో ఈ పచ్చి కొబ్బరిని దూరం పెడుతారు. మరె నిజంగానే పచ్చికొబ్బరితో ఆరోగ్య సమస్యలు వస్తాయా..? శరీరంలో చెడు కొవ్వు పేరుకపోతుందా..? అంటే.. ఆరోగ్య నిపుణులు కాదని చెబుతున్నారు. పైగా పచ్చి కొబ్బరిని తరచూ తగిన మోతాదులో తీసుకుంటే చాలా అనారోగ్య సమస్యలు దూరమవుతాయంటున్నారు. పచ్చి కొబ్బరి యాంటీ బయోటిక్‌గా పని చేస్తుందని చెబుతున్నారు. కాబట్టి పచ్చి కొబ్బరితో కలిగే ఆరోగ్య ప్రయోజనాలేమిటో ఇప్పుడు తెలుసుకుందాం..

### రోగ నిరోధక శక్తి వృద్ధి

పచ్చి కొబ్బరిని తరచూ తింటూ ఉంటే శరీంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దాంతో శరీరం వైరస్, బ్యాక్టీరియాలతో సమర్థంగా పోరాడుతుంది. ఇన్‌ఫెక్షన్‌ల బారినపడే ప్రమాదం తప్పుతుంది.

### మంచి కొలెస్ట్రాల్ పెంపు

పచ్చి కొబ్బరిని తరచూ తీసుకోవడం వల్ల శరీరంలో మంచి కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. దాంతో రక్తంలో ఎలాంటి మలినాలు ఏర్పడవు. గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది.

### జీర్ణశక్తికి ఊతం

పచ్చి కొబ్బరిలో పీచు పదార్థం (ఫైబర్) ఎక్కువగా ఉంటుంది. కాబట్టి తిన్న ఆహారం త్వరగా జీర్ణమవుతుంది. దాంతో జీర్ణ సంబంధ సమస్యలు కూడా త్వరగా రావు. అలాగే మలబద్ధకం సమస్య కూడా తగ్గుతుంది.

### మెదడు ఆరోగ్యం

తరచూ పచ్చి కొబ్బరి తినడం వల్ల మెదడు ఆరోగ్యంగా ఉంటుంది. చురుగ్గా పని చేస్తుంది. అల్జీమర్స్ లాంటి తీవ్రమైన మతిమరుపు సమస్యలు రాకుండా ఉంటాయి.

### పిల్లల ఎదుగుదలకు

ఎదిగే పిల్లలకు పచ్చి కొబ్బరి చాలా మేలు చేస్తుంది. పచ్చి కొబ్బరితో వారికి కావాల్సిన పోషకాలు అందుతాయి. దాంతో పిల్లల్లో ఎదుగుదల చక్కగా ఉంటుంది. రక్త హీనత సమస్య తగ్గుతుంది. అలాగే చిన్న వయసులోనే ఎముకలు, కండరాలు గట్టిపడతాయి. కావాల్సిన శక్తి లభిస్తుంది.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.